# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL


## ట్రాన్స్ జెండర్లకు అదిరిపోయే శుభవార్త !




సంపుటి : 09 సంచిక : 173 పేజీలు : 08, వెల రూ. 5రూ/ మంగళవారం- 01 - జూలై- 2025


# మోదీని నిలదీసే ధైర్యం వారికెక్కడిది

చంద్రబాబు, జగన్ ఇద్దరూ మోదీకి దాసోహమయ్యారన్న షర్మిల

కాంగ్రెస్ లోకి రావాలంటూ నేతలు, యువతకు సూచన

రాహుల్ ప్రధాని అయితే విభజన హామీలు అమలవుతాయని వ్యాఖ్య



అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాల విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, వైసీపీ అధినేత జగన్ ఇద్దరూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి దాసోహమయ్యారని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై కేంద్రాన్ని ప్రశ్నించే సత్తా ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని ఆమె స్పష్టం చేశారు. పార్టీ బలోపేతం కోసం ఈ జూన్ నెలలోనే 26 జిల్లాల్లో సుమారు 2,500 కిలోమీటర్లు పర్యటించానని తెలిపారు. రాష్ట్ర విభజన హామీలను బీజేపీ ప్రభుత్వం తుంగలో తొక్కినా, రాష్ట్రానికి చెందిన ఏ ఒక్క నాయకుడు కూడా మిగతా..2లో

# భారతీయులకు ట్రంప్ భారీ ఊరట..


అమెరికాలో రెమిటెన్స్ పన్నుపై ప్రవాస భారతీయులకు ఊరట

తొలుత ప్రతిపాదించిన 5 శాతం పన్నును 1 శాతానికి తగ్గింపు

బ్యాంక్, క్రెడిట్/డెబిట్ కార్డు లావాదేవీలకు పూర్తి మినహాయింపు

సెనెట్‌లో స్వల్ప మెజారిటీతో కీలక బిల్లుకు ఆమోదం

'వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్లు'లో భాగంగా ఈ నిర్ణయం



ఢిల్లీ : అమెరికాలో నివసిస్తున్న లక్షలాది మంది ప్రవాస భారతీయులకు ఊరట లభించింది. స్వదేశంలోని తమ కుటుంబాలకు పంపే నగదుపై (రెమిటెన్స్) విధించాలని ప్రతిపాదించిన పన్నును ప్రభుత్వం తగ్గించింది. తొలుత 5 శాతంగా ఉన్న ఈ పన్నును తాజాగా ఒక శాతానికే పరిమితం చేస్తూ ట్రంప్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మిగతా..2లో

# తెలంగాణలో ప్రమాదంపై ప్రధాని మోదీ సహా ప్రముఖుల విచారం

- తెలంగాణలోని పాశమైలారంలో జరిగిన ప్రమాదంపై ప్రధాని మోదీ, డిప్యూటీ సీఎం పవన్, మంత్రి లోకేష్ విచారం వ్యక్తం చేశారు.
- మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.
- మృతుల బంధువులకు పీఎంఎన్ఆర్ఎఫ్ నుంచి రూ.2 లక్షలు, క్షతగాత్రులకు రూ.50,000 ఎక్స్ గ్రేషియా అందిస్తాము' అని ప్రధాని మోదీ ప్రకటించారు
- 'తెలంగాణ రాష్ట్రం సంగారెడ్డిలో ఒక కర్మాగారంలో జరిగిన అగ్నిప్రమాదంలో చాలా మంది ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరం.




అమరావతి, జూన్ 30: తెలంగాణ రాష్ట్రంలోని పాశమైలారం పారిశ్రామికవాడలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో పలువురు కార్మికులు దుర్మరణం చెందారు. ఈ విషాద ఘటనపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రి నారా లోకేష్ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందించారు. రసాయనిక పరిశ్రమలో రియాక్టర్ పేలి కార్మికులు మృతిచెందడం దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అలాగే పీఎంఆర్ఎఫ్ ఫండ్ నుంచి మృతుల కుటుంబాలకు, క్షతగాత్రులకు ప్రధాని మోదీ ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు.

**ప్రమాదంపై ప్రధాని మోదీ ట్వీట్** మిగతా..2లో

## రేవంత్ పాలనా వైఫల్యంతో నిర్వీర్యమవుతున్న గురుకులాలు




- రేవంత్ రెడ్డి పాలనా వైఫల్యం వల్ల నిర్వీర్యం అవుతుండటం దారుణమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు.
- రేవంత్ పాలనలో గురుకుల పాఠశాలలు, కళాశాలల పరిస్థితి రోజురోజుకు దిగజారుతుండటం శోచనీయమని వెల్లడించారు.

# రాజాసింగ్ రాజీనామా.. స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్

- బీజేపీ బీసీ వ్యతిరేకి అని మరోసారి రుజువైందన్న మంత్రి పొన్నం
- అధ్యక్ష పదవికి బీసీ నేతను డ్డుకున్నారంటూ తీవ్ర ఆరోపణ
- రాజా సింగ్ రాజీనామాతో బీజేపీపై కాంగ్రెస్ విమర్శలు
- బీజేపీ ఒక ఫ్యూడల్ పార్టీ అని పొన్నం ఘాటు వ్యాఖ్యలు
- సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యమని స్పష్టీకరణ




హైదరాబాద్ : బీజేపీ మరోసారి తన బీసీ వ్యతిరేక వైఖరిని స్పష్టంగా బయటపెట్టుకుందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నికల నేపథ్యంలో గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ రాజీనామా చేయడంపై ఆయన స్పందిస్తూ, ఆ పార్టీని ఒక ఫ్యూడల్ పార్టీగా అభివర్ణించారు. ఈ మేరకు సోమవారం ఆయన తన 'ఎక్స్' ఖాతా ద్వారా బీజేపీపై విమర్శలు చేశారు.


**బీసీ నేతను అడ్డుకున్నారు: పొన్నం**

బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం ఒక బీసీ నాయకుడు నామినేషన్ వేయడానికి ప్రయత్నిస్తే,

# జనవరి 1 నుంచి క్వాంటం కంప్యూటింగ్ కార్యకలాపాలు

## ఐటీ వృద్ధి చెందితేనే మనం అభివృద్ధి చెందగలమని

- అమరావతిలో ఏర్పాటుచేసే క్వాంటం కంప్యూటింగ్ వ్యాలీపై నేషనల్ వర్క్‌షాప్
- సీఎం చంద్రబాబు అధ్యక్షతన విజయవాడలో వర్క్‌షాప్
- పాల్గొన్న ప్రముఖ ఐటీ, బహుళజాతి సంస్థల ప్రతినిధులు
- ఇంజినీరింగ్ కళాశాలలు అనేకం వచ్చేలా చూశామని వెల్లడించారు.
- ప్రపంచంలో అత్యధికంగా సంపాదించేది భారతీయులేనని, అమెరికా సిలికాన్ వ్యాలీని ఆదర్శంగా తీసుకొని క్వాంటమ్ వ్యాలీకి శ్రీకారం చుట్టామని




అమరావతిలో ఏర్పాటుచేసే క్వాంటం కంప్యూటింగ్ వ్యాలీపై నేషనల్ వర్క్‌షాప్? విజయవాడలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించారు. వర్క్‌షాప్‌లో ప్రముఖ ఐటీ, బహుళజాతి సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వంలోని ఉన్నతాధికారులు ఈ

అమరావతి: భవిష్యత్తులో ప్రతీది ఐటీతో ముడిపడి ఉంటుందని సీఎం చంద్రబాబునాయుడు తెలిపారు. ఐటీ వృద్ధి చెందితేనే మనం అభివృద్ధి చెందగలమని చెప్పారు. కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడారు. అత్యధికంగా సంపాదించేది భారతీయులే:

## సార్క్‌కు పోటీగా కొత్త కూటమి ఏర్పాటుకు

# చైనా, పాకిస్థాన్ ప్రయత్నాలు




అమరావతి :దక్షిణాసియాలో దశాబ్దాలుగా కీలక పాత్ర పోషించిన సార్క్ కూటమికి ప్రత్యామ్నాయంగా మరో కొత్త గ్రూప్‌ను ఏర్పాటు చేసేందుకు చైనా, పాకిస్థాన్‌లు తెరవెనుక ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం నిర్వీర్యంగా ఉన్న సార్క్ స్థానంలో ఈ కొత్త వేదికను తీసుకురావాలన్నది వారి వ్యూహంగా కనిపిస్తోంది. ఈ మేరకు పాకిస్థాన్‌కు చెందిన ప్రముఖ పత్రిక 'ది ఎక్స్‌ప్రెస్ ట్రిబ్యూన్' దౌత్యవేత్తలను ఉటంకిస్తూ ఒక కథనాన్ని ప్రచురించింది. పాకిస్థానీ మీడియా కథనం ప్రకారం, ఈ కొత్త కూటమి ఏర్పాటుపై చైనా, పాకిస్థాన్‌ల మధ్య ఇప్పటికే పలు దఫాలుగా చర్చలు జరిగాయి. ఇందులో భాగంగానే ఇటీవల చైనాలోని కున్మింగ్ నగరంలో చైనా, పాకిస్థాన్, బంగ్లాదేశ్ ప్రతినిధులు సమావేశమయ్యారు. సార్క్‌లోని మిగతా దేశాలైన శ్రీలంక,

- ఇటీవల చైనాలో బంగ్లాదేశ్ ప్రతినిధులతో రహస్యంగా చర్చలు
- కొత్త కూటమి వార్తలను ఖండించిన బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం
- పనిచేయకుండా ఉన్న సార్క్‌ను పూర్తిగా పక్కనపెట్టేందుకే ఈ ప్లాన్
- కొత్త గ్రూప్‌లో భారత్‌ను కూడా చేర్చుకునే అవకాశాలు ఉన్నాయని ప్రచారం
- 2016 యూరీ దాడి తర్వాత ఆగిపోయిన సార్క్ సమావేశాలు

## ఇరాన్‌కు 30 బిలియన్ డాలర్ల ఆఫర్

# స్పందించిన డొనాల్డ్ ట్రంప్


- ఇరాన్‌కు భారీ ఆఫర్లు ఇచ్చానన్న వార్తలను ఖండించిన ట్రంప్
- అణు కార్యక్రమం నిలిపేస్తే 30 బిలియన్ డాలర్ల సాయం అని ప్రచారం
- అదంతా మీడియా సృష్టిస్తున్న తప్పుడు ప్రచారమని వెల్లడి
- దాడులు చేయమని అమెరికా హామీ ఇస్తేనే చర్చలన్న ఇరాన్
- ఇజ్రాయెల్, అమెరికా దాడుల తర్వాత నిలిచిపోయిన అణు చర్చలు



ఇరాన్ అణు కార్యక్రమాన్ని నిలిపివేస్తే భారీ ఆర్థిక ప్యాకేజీ ఇచ్చేందుకు అమెరికా సిద్ధంగా ఉందన్న వార్తలను అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఖండించారు. ఇదంతా మీడియా సృష్టిస్తున్న తప్పుడు ప్రచారమని ఆయన కొట్టిపారేశారు. ఇరాన్‌కు ఎలాంటి ఆఫర్లు ఇవ్వలేదని, ఆ ఆలోచనే లేదని స్పష్టం చేశారు. ఈ విషయంపై ట్రంప్ తన సామాజిక మాధ్యమ వేదిక 'ట్రూత్'లో స్పందించారు. "ఇరాన్‌కు నేను ఎలాంటి ఆఫర్లు ఇవ్వడం లేదు. మిగతా..2లో

## బంకర్ బస్టర్ల దిశగా..

# భారత్ అడుగులు




భారత్ సైతం బంకర్ బస్టర్ క్షిపణుల తయారీకి ముందడుగు వేస్తున్నట్లు అధికారిక వర్గాలు వెల్లడిస్తున్నాయి.

భారత ప్రభుత్వం తన ప్రయత్నాలను వేగవంతం చేస్తున్నట్లు తెలిపాయి.

అమెరికా ఇరాన్‌పై 'జీబీయూ-57 ఏ/బీ' అనే ఆరు భారీ ఆర్డినెన్స్ పెనట్రేటర్ బాంబులు ప్రయోగించింది.

ఢిల్లీ : గతవారం ఇరాన్‌లోని కీలక అణు శుద్ధి కేంద్రాలైన 'ఫోర్డో', నతాంజ్ అణుశుద్ధి కేంద్రాలపై అగ్రరాజ్యం బంకర్ బస్టర్లను ప్రయోగించి తీవ్ర నష్టం కలిగించిన విషయం తెలిసిందే. దీంతో ప్రపంచమంతా వాటి సామర్థ్యాన్ని చూసింది.

## దక్షిణాసియా క్వాంటం కేంద్రంగా

# అమరావతి

- అమరావతిలో ఏర్పాటుచేసే క్వాంటం కంప్యూటింగ్ వ్యాలీపై నేషనల్ వర్క్‌షాప్
- వర్క్‌షాప్‌లో పాల్గొన్న ప్రముఖ ఐటీ, బహుళజాతి సంస్థల ప్రతినిధులు
- అధునాతన సాంకేతిక కేంద్రంగా అమరావతిని మారుస్తాం




అమరావతి : చంద్రబాబు సాంకేతిక విప్లవంలో రెండో చాప్టర్ క్వాంటం కంప్యూటింగ్ వ్యాలీ అని ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. ఆయన మొదటి చాప్టర్ ఐటీ అన్నప్పుడు తాను ఏడో తరగతి చదువుతున్నట్లు చెప్పారు. దక్షిణాసియా క్వాంటం కేంద్రంగా అమరావతి అభివృద్ధి చెందుతుందని స్పష్టం చేశారు. క్వాంటం వ్యాలీపై విజయవాడలోని ఓ హోటల్‌లో ఏపీ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ వర్క్‌షాప్ కార్యక్రమంలో

# భారతీయులకు ట్రంప్ భారీ ఊరట..

ఈ మేరకు కీలకమైన బిల్లు అమెరికా సెనెట్‌లో ఆమోదం పొందింది.

బ్యాంకు లావాదేవీలకు మినహాయింపు

డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న 'వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్లు'లో ఈ రెమిటెన్స్ పన్నును చేర్చారు. తాజా ముసాయిదా ప్రకారం, ఈ పన్నును ఒక శాతానికి తగ్గించారు. అయితే, బ్యాంక్ ఖాతాలు, డెబిట్ లేదా క్రెడిట్ కార్డుల ద్వారా చేసే నగదు బదిలీలకు ఈ పన్ను నుంచి పూర్తి మినహాయింపు కల్పించడం గమనార్హం. కేవలం మనీ ఆర్డర్, క్యాషియర్ చెక్కుల వంటి మార్గాల్లో పంపే సొమ్ముకు మాత్రమే ఈ ఒక శాతం పన్ను వర్తిస్తుందని బిల్లులో స్పష్టం చేశారు.

### తొలగిన ఆందోళన

వాస్తవానికి, ఈ ఏడాది మే నెలలో ఈ పన్నును తొలిసారిగా 5 శాతం చొప్పున విధించాలని ప్రతిపాదించారు. అమెరికా పౌరులు కాకుండా, హెచ్1బీ వీసాదారులు, గ్రీన్‌కార్డు హోల్డర్లు విదేశాలకు పంపే నిధులపై ఇది వర్తిస్తుందని పేర్కొనడంతో ప్రవాస భారతీయుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమైంది. ఈ నిర్ణయం అమలైతే, ఏటా వారిపై దాదాపు 1.6 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 13,600 కోట్లు) అదనపు భారం పడుతుందని అప్పట్లో అంచనాలు వెలువడ్డాయి. తాజా నిర్ణయంతో ఆ ఆందోళన తొలగిపోయింది.

# మోదీని నిలదీసే ధైర్యం వారికెక్కడిది

కేంద్రాన్ని నిలదీసే పరిస్థితిలో లేరని షర్మిల ఆరోపించారు. "కేంద్రంలో మోదీ అధికారంలో ఉండటానికి చంద్రబాబే కారణం. అయినా కూడా రాష్ట్ర ప్రయోజనాల కోసం ఆయన కేంద్రంపై కనీస ఒత్తిడి తీసుకురావడం లేదు. మరోవైపు, కేంద్రం మెడలు వంచుతామని చెప్పిన జగన్ చివరికి తన మెడనే మోదీ ముందు వంచారు" అని ఆమె ఎద్దేవా చేశారు. జగన్ ఇప్పటికీ మోదీని ఒక్క మాట అనకుండా, కేవలం చంద్రబాబును విమర్శిస్తూ దత్తపుత్రుడిలా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తును 41 మీటర్లకు కుదిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకున్నా, రాష్ట్రం నుంచి ఒక్క ఎంపీ కూడా దానిపై మాట్లాడకపోవడం దారుణమని షర్మిల మండిపడ్డారు. రాజధాని అభివృద్ధికి నిధులు ఇవ్వకుండా అప్పులు ఇవ్వడమేంటని ఆమె ప్రశ్నించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను ఆపుతామన్న హామీపై ఇప్పటివరకు ఎలాంటి స్పష్టత లేదని గుర్తుచేశారు. విభజన హామీలు ఏవీ అమలు కాకపోయినా, చంద్రబాబు, పవన్ కల్యాణ్ మోదీకి మద్దతు పలకడం విచారకరమన్నారు. తన తండ్రి వైఎస్ రాజశేఖర రెడ్డి మొదటి నుంచి బీజేపీని వ్యతిరేకించారని, కానీ జగన్ మాత్రం మోదీకి గులాంగిరీ చేశారని విమర్శించారు. రాబోయే నాలుగేళ్లలో ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకువస్తామని షర్మిల ధీమా వ్యక్తం చేశారు. "రాజకీయాలపై ఆసక్తి ఉండి, భవిష్యత్తులో ఎమ్మెల్యేలు కావాలనుకునే వారు, రాష్ట్రానికి సేవ చేయాలనుకునే వారు కాంగ్రెస్‌లోకి రావాలి. అందరం కలిసి పనిచేద్దాం" అని ఆమె పిలుపునిచ్చారు. పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసే నాయకులకు ఎప్పుడూ గుర్తింపు ఉంటుందన్నారు. ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, వైఎస్ఆర్ వంటి నేతల త్యాగాలతో నిండిన కాంగ్రెస్ పార్టీతోనే దేశ, రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ప్రజలు నమ్ముతున్నారని తెలిపారు. రాహుల్ గాంధీ ప్రధాని అయితేనే రాష్ట్ర విభజన హామీలు పూర్తిగా అమలవుతాయని పేర్కొంటూ, సోనియా, రాహుల్ గాంధీ నాయకత్వంలో పార్టీ తిరిగి బలపడుతుందన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు.

# తెలంగాణలో ప్రమాదంపై ప్రధాని మోదీ సహా ప్రముఖుల విచారం

'తెలంగాణ రాష్ట్రం సంగారెడ్డిలో ఒక కర్మాగారంలో జరిగిన అగ్నిప్రమాదంలో చాలా మంది ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరం. తమ ప్రియమైన వారిని కోల్పోయిన వారికి ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాను. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను. మృతుల బంధువులకు పీఎంఎన్ఆర్ఎఫ్ నుంచి రూ.2 లక్షలు, క్షతగాత్రులకు రూ.50,000 ఎక్స్ గ్రేషియా అందిస్తాము' అని ప్రధాని మోదీ ప్రకటించారు.

### ప్రమాదంపై పవన్ ఆవేదన

తెలంగాణ రాష్ట్రంలోని పాశమైలారం పారిశ్రామికవాడలో చోటు చేసుకున్న ప్రమాదంలో ఎనిమిది మంది కార్మికులు దుర్మరణం పాలయ్యారని తెలిసి ఆవేదనకు లోనయ్యాను. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. సిగాచీ రసాయన పరిశ్రమలో రియాక్టర్ పేలడం మూలంగా చోటు చేసుకున్న ఈ పరిశ్రమలో గాయపడ్డవారిలో మరికొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. వారికీ, ఇతర క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను' అంటూ డిప్యూటీ సీఎం పవన్ ట్వీట్ చేశారు.

### దిగ్భ్రాంతికి గురిచేసింది: మంత్రి లోకేష్

తెలంగాణలోని సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామికవాడలో సిగాచి రసాయన పరిశ్రమలో రియాక్టర్ పేలిన ఘటనలో 8 మంది మృతి చెందిన విషయం దిగ్భ్రాంతి కలిగించింది. ఈ ఘటనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఇద్దరు తీవ్రంగా గాయపడిన వార్త ఆందోళనకు గురిచేసింది. క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరుతున్నాను. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నాను. మృతుల కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.

# రేవంత్ పాలనా వైఫల్యంతో నిర్వీర్యమవుతున్న గురుకులాలు

హైదరాబాద్ : బీఆర్ఎస్ పాలనలో దేశానికే ఆదర్శమైన గురుకులాలు, రేవంత్ రెడ్డి పాలనా వైఫల్యం వల్ల నిర్వీర్యం అవుతుండటం దారుణమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. విద్యావ్యవస్థ పట్ల కాంగ్రెస్ చూపిస్తున్న నిర్లక్ష్య వైఖరి లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ పిల్లల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్నదని ఆరోపించారు. రేవంత్ పాలనలో గురుకుల పాఠశాలలు, కళాశాలల పరిస్థితి రోజురోజుకు దిగజారుతుండటం శోచనీయమని వెల్లడించారు. జనవరి నుంచి కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడంతో కోడిగుడ్లు, మాంసం, అరటి పండ్ల సరఫరా నిలిచిపోయాయని చెప్పారు. బకాయిలు చెల్లించకుంటే జులై 1 నుంచి అన్ని రకాల ఆహార పదార్థాలు, ఇతర సామాగ్రి సరఫరాను నిలిపేస్తామని హెచ్చరించే పరిస్థితి వచ్చిందని మండిపడ్డారు. మరోవైపు 13 నెలలుగా రూ.450 కోట్లకుపైగా అద్దె బకాయిలు చెల్లించక భవనాల యజమానులు తాళాలు వేస్తున్న దుస్థితి నెలకొన్నదని చెప్పారు. విద్యా సంవత్సరం ప్రారంభమై ఇన్ని రోజులు అవుతున్నా ఇప్పటికీ యూనిఫాం, టై, బెల్ట్, బూట్లు, స్కూల్ బ్యాగులు ఇవ్వకపోవడం సిగ్గుచేటన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకులాల్లో యూనిఫామ్ ఇవ్వకపోవడంతో పిల్లలు పాత, చినిగిపోయిన దుస్తులు వేసుకుంటున్నారని తెలిపారు. పదేండ్లలో అద్భుతంగా నడిచిన గురుకులాల వ్యవస్థ, రేవంత్ పాలనలో కుదేలవుతుండటం దురదృష్టకరమన్నారు. దిగజారుతున్న గురుకులాల ఖ్యాతిని నిలబెట్టాలని, ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన పేద పిల్లల భవిష్యత్తును కాపాడాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురుకుల కాంట్రాక్టర్ల పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న గురుకులాలకు బకాయిలు వెంటనే చెల్లించాలని తెలిపారు. ఆహార పదార్థాలు, ఇతర సామగ్రి సరఫరా అంతరాయం లేకుండా చూడాలన్నారు. యూనిఫామ్, బూట్లు, స్కూల్ బ్యాగులు.. తక్షణమే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు

# సార్క్‌కు పోటీగా చైనా-పాక్ కొత్త కూటమి ఎత్తుగడ.. ఖండించిన బంగ్లాదేశ్

ఈ కొత్త కూటమిలోకి ఆహ్వానించడమే లక్ష్యంగా ఈ సమావేశం జరిగినట్లు సమాచారం. వాణిజ్యం, దేశాల మధ్య అనుసంధానం పెంచుకోవడం ద్వారా ప్రాంతీయ సంబంధాలను బలోపేతం చేయాలన్నది ఈ కొత్త గ్రూపు ప్రధాన ఉద్దేశమని ఆ పత్రిక పేర్కొంది.


### కొట్టిపారేసిన బంగ్లాదేశ్



బంగ్లాదేశ్ ప్రభుత్వం ఈ ప్రచారాన్ని ఖండించింది. చైనాలో జరిగింది రాజకీయ సమావేశం కాదని, ఎలాంటి కొత్త కూటమిని ఏర్పాటు చేయడం లేదని స్పష్టం చేసింది. బంగ్లాదేశ్ విదేశాంగ శాఖ సలహాదారు ఎం. తౌఫిద్ హొస్సైన్ మాట్లాడుతూ, "మేము ఏ కొత్త కూటమిని ఏర్పాటు చేయడం లేదు" అని తేల్చిచెప్పారు. దీంతో ఈ వ్యవహారంపై మరింత ఆసక్తి పెరిగింది. మరోవైపు, ఈ కొత్త గ్రూప్‌లోకి భారత్‌ను కూడా ఆహ్వానించే అవకాశాలు ఉన్నాయని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. భారత్, అఫ్గానిస్థాన్, పాకిస్థాన్, బంగ్లాదేశ్, భూటాన్, మాల్దీవులు, నేపాల్, శ్రీలంక సభ్యదేశాలుగా ఉన్న సార్క్ కూటమి గత కొన్నేళ్లుగా అచేతనంగా మారింది. 2016లో పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్‌లో జరగాల్సిన సార్క్ శిఖరాగ్ర సమావేశం యూరీలో ఉగ్రదాడి కారణంగా రద్దయింది. ఆ దాడి నేపథ్యంలో సదస్సులో పాల్గొనేందుకు భారత్ నిరాకరించింది. ఆ తర్వాత బంగ్లాదేశ్, భూటాన్, అఫ్గానిస్థాన్‌లు కూడా భారత్‌కు మద్దతుగా సదస్సును బహిష్కరించాయి. అప్పటి నుంచి సార్క్ సమావేశాలు జరగలేదు.

# జనవరి 1 నుంచి క్వాంటం కంప్యూటింగ్ కార్యకలాపాలు

మొదటి పేజి తరువాయి



క్వాంటమ్ కంప్యూటింగ్‌ను మనం అందిపుచ్చుకోవాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. ఏపీ ప్రభుత్వంతో కలిసి వచ్చిన టీసీఎస్, ఐబీఎం, ఎల్అండ్‌టీకి అభినందనలు తెలిపారు. తాను తొలిసారి సీఎం అయినప్పుడు ఐటీ పరిశ్రమ విస్తరిస్తోందని, ఆ సమయంలో బిల్ గేట్స్‌ను కలిసి ఐటీ విస్తరణ గురించి చర్చించానని గుర్తు చేసుకున్నారు. పీపీపీ మోడల్‌లో హైటెక్ సిటీ కట్టాలని ఎల్అండ్‌టీని కోరానని, తర్వాత బెంగళూరు, గుర్గామ్‌లోనూ ఐటీ భవనాలు కట్టిందని పేర్కొన్నారు.

### జనవరి 1 నుంచి క్వాంటం కంప్యూటింగ్ కార్యకలాపాలు: సీఎం చంద్రబాబు

భవిష్యత్తులో ఐటీకి అతిపెద్ద హబ్‌గా భారత్ మారుతుందని ఆనాడే చెప్పానన్న చంద్రబాబు, మ్యాథ్స్‌లో నిపుణులైన యువత మనకు ఉన్నారని తెలిపారు. తర్వాత ఇంజినీరింగ్ కళాశాలలు అనేకం వచ్చేలా చూశామని వెల్లడించారు. ప్రపంచంలో అత్యధికంగా సంపాదించేది భారతీయులేనని, అమెరికా సిలికాన్ వ్యాలీని ఆదర్శంగా తీసుకొని క్వాంటమ్ వ్యాలీకి శ్రీకారం చుట్టామని గుర్తు చేసుకున్నారు. ఐటీ వృద్ధి చెందితే లాభం ఏంటని ప్రజలు ఆలోచిస్తున్నారని, భవిష్యత్తులో ప్రతీది ఐటీతో ముడిపడి ఉంటుందని అన్నారు. ఐటీ వృద్ధి చెందితేనే మనం అభివృద్ధి చెందగలమని చెప్పారు. జనవరి 1 నుంచి కార్యకలాపాలు: జనవరి 1 నుంచి అమరావతి కేంద్రంగా క్వాంటం కంప్యూటింగ్ కార్యకలాపాలు కొనసాగుతాయని సీఎం చంద్రబాబు తెలిపారు. అమెరికాకు సిలికాన్ వ్యాలీ ఎలాగో, అమరావతికి క్వాంటం వ్యాలీ అలాగని స్పష్టం చేశారు. క్వాంటం శాటిలైట్ ఆవిష్కరణలతో సరికొత్త సాంకేతిక విప్లవానికి నాంది పలుకుతామని చెప్పారు. క్వాంటం కంప్యూటింగ్‌ను ప్రమోట్ చేసేందుకు తాను ముందుంటానని హామీ ఇచ్చారు. మన రాష్ట్రానికి ప్రధాని మోదీ పూర్తి సహకారం ఉందన్న సీఎం, ప్రపంచానికి మేలు జరిగేందుకు భారత్-అమెరికా కలిసి పనిచేయాలని కోరారు. క్వాంటంను ఐటీ మంత్రి లోకేష్ మరింత ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. సెల్‌ఫోన్ అనేది ప్రతిఒక్కరి ఆయుధం: గతంలో తాను సెల్‌ఫోన్ గురించి మాట్లాడితే ప్రతిపక్షాలు హేళన చేశారని, సెల్‌ఫోన్ అన్నం పెడుతుందా అని తనను ప్రశ్నించేవారని తెలిపారు. ప్రస్తుతం సెల్‌ఫోన్ అనేది ప్రతిఒక్కరి ఆయుధమని, సెల్‌ఫోన్ ద్వారానే అన్ని పనులు జరుగుతున్నాయన్నారు. ప్రస్తుతం దేశానికి యువ జనాభా ఉపయోగకరంగా మారిందన్న చంద్రబాబు, జనాభాను సక్రమంగా వినియోగించుకుంటే అభివృద్ధిలో దేశం అగ్రస్థానానికి చేరుతుందని స్పష్టం చేశారు. అంతరిక్షరంగంలో ప్రైవేటు పెట్టుబడులను ప్రోత్సహించాలని కోరామని, డిఫెన్స్, స్పేస్-టెక్నాలజీ, ఎలక్ట్రానిక్ రంగాలకు భారీ డిమాండ్ ఉందన్నారు. ఏపీలో డ్రోన్ సిటీ ఏర్పాటు చేయబోతున్నామన్న చంద్రబాబు, యుద్ధాలకే కాదని పౌరసేవలకు కూడా డ్రోన్లు ఉపయోగ పడుతున్నాయని చెప్పారు. సరైన నాయకుడు దేశాన్ని పరిపాలిస్తున్నారు: గ్రీన్ఎనర్జీ రంగానికి ఆంధ్రప్రదేశ్ అనుకూలమని చంద్రబాబు తెలిపారు. భవిష్యత్ మొత్తం ఏఐ, డీప్‌టెక్నాలజీ రంగాలదే హవా అని, ఏపీలో సేవలన్నీ వాట్సాప్ గవర్నెన్స్ ద్వారానే అందిస్తున్నామని వెల్లడించారు. ఆగస్టు నాటికి 100 శాతం సర్వీసులు వాట్సాప్ గవర్నెన్స్ ద్వారానే అందిస్తామని స్పష్టం చేశారు. ప్రజలు కార్యాలయాలకు వచ్చే అవసరం లేకుండా సర్వీసులు అందిస్తామన్న చంద్రబాబు, చాట్‌జీపీటీ ద్వారా అనేక సమస్యలకు పరిష్కారం లభిస్తోందన్నారు. క్వాంటమ్ కంప్యూటింగ్ ద్వారా శ్రమ, సమయం తగ్గుతుందని, గతంలో వినియోగదారులుగా ఉండేవాళ్లమని ప్రస్తుతం తయారీదారులుగా మారామన్నారు. సరైన సమయంలో సరైన నాయకుడు దేశాన్ని పరిపాలిస్తున్నారని మోదీని కొనియాడారు. సంపద సృష్టిస్తామని, సృష్టించిన సంపాదనను ప్రజలపై ఖర్చు చేస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. ఆవిష్కరణలకు ఆకాశమే హద్దని అని, అమరావతిలో రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. గతంలో ప్రతి ఇంట్లో ఒక ఐటీ నిపుణుడు ఉండాలనేది తన నినాదమన్న చంద్రబాబు, ప్రస్తుతం ప్రతి ఇంట్లో ఒక ఆవిష్కర్త ఉండాలనేదే తమ లక్ష్యమని చెప్పారు. ఏవైనా అడ్డంకులు ఉంటే తన దృష్టికి తీసుకురండని, పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# రాజాసింగ్ రాజీనామా.. స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్

మొదటి పేజి తరువాయి



ఆయనను నిరంకుశంగా అడ్డుకున్నారని పొన్నం ఆరోపించారు. నామినేషన్‌కు మద్దతు తెలిపిన వారిని సైతం భయ భ్రాంతులకు గురిచేయడం బీజేపీ నియంతృత్వ ధోరణికి నిదర్శనమని ఆయన అన్నారు. "ముగ్గురు బీసీ ఎంపీలు, ఎందరో సీనియర్ నాయకులు ఉన్నప్పటికీ, బీసీలకు అధ్యక్ష పదవి ఇవ్వడానికి బీజేపీకి మనసొప్పలేదు. గతంలో బీసీని ముఖ్యమంత్రిని చేస్తామని చెప్పి, కనీసం శాసనసభాపక్ష నేతగా కూడా అవకాశం ఇవ్వలేదు" అని పొన్నం విమర్శించారు. బీజేపీలో బీసీలకు ఎప్పటికీ న్యాయం జరగదని, ఆ పార్టీ నేతలే ఈ విషయంపై వాపోతున్నారని, దీనికి బీజేపీ అధిష్టానం ఏం సమా ధానం చెబుతుందని ఆయన ప్రశ్నించారు.

రాజా సింగ్ రాజీనామాతో రాజుకున్న వివాదం

సోమవారం జరిగిన బీజేపీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఎమ్మెల్యే రాజా సింగ్ తన మద్దతుదారులతో కలిసి నాంపల్లిలోని పార్టీ కార్యాలయానికి వెళ్లారు. అయితే, తన అనుచరులను బెదిరించారని, నామినేషన్ వేయకుండా అడ్డుకున్నారని ఆరోపిస్తూ ఆయన పార్టీకి తన రాజీనామాను ప్రకటించారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఆ పార్టీలోని కొందరు పెద్దలకే ఇష్టం లేదని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు.

### సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యం

సామాజిక న్యాయం అనేది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. తమ పార్టీలో ముఖ్యమంత్రి రెడ్డి వర్గానికి చెందిన వ్యక్తి అయితే, పీసీసీ అధ్యక్షుడిగా బీసీ నేతకు అవకాశం కల్పించామని గుర్తుచేశారు. "మేము కుల గణన చేపట్టి, బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు చట్టం చేశాం. కానీ బీజేపీ మాత్రం బీసీల గొంతు కోస్తోంది" అని ఆయన విమర్శించారు. గతంలో బీసీ నేత బండి సంజయ్‌ను కీలకమైన ఎన్నికల సమయంలో అధ్యక్ష పదవి నుంచి తొలగించిన విషయాన్ని కూడా మంత్రి ఈ సందర్భంగా ప్రస్తావించారు. దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ బీసీల పక్షాన నిలుస్తున్నారని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు న్యాయం చేసేది ఒక్క కాంగ్రెస్ పార్టీయేనని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

ఇరాన్‌కు 30 బిలియన్ డాలర్ల ఆఫర్: స్పందించిన డొనాల్డ్ ట్రంప్

డెమొక్రాట్ సెనెటర్ క్రిస్ కూన్స్‌కు ఈ విషయం స్పష్టంగా చెప్పండి. గతంలో జేసీపీవోఏ ఒప్పందంలా వారికి బిలియన్ల కొద్దీ డాలర్లు ఇచ్చి అణుబాంబు తయారీకి సహకరించేది లేదు. ఇరాన్ అణు కేంద్రాలను ధ్వంసం చేశాక వారితో ఎలాంటి చర్చలూ జరపలేదు" అని ఆయన పేర్కొన్నారు. "30 బిలియన్ డాలర్లు ఇవ్వడం అనే ఆలోచన గురించి నేను ఎప్పుడూ వినలేదు" అని తేల్చి చెప్పారు. ప్రముఖ వార్తా సంస్థ సీఎన్ఎన్ కథనం ప్రకారం, పౌర అవసరాల కోసం అణు విద్యుత్‌ను ఉత్పత్తి చేసేందుకు ఇరాన్ అంగీకరిస్తే, అమెరికా ప్రభుత్వం 30 బిలియన్ డాలర్ల ఆర్థిక సహాయం అందించేందుకు సిద్ధంగా ఉందని పేర్కొంది. దీనితో పాటు స్తంభింపజేసిన ఇరాన్ నిధులను కూడా విడుదల చేసేందుకు ట్రంప్ యంత్రాంగం యోచిస్తున్నట్లు తెలిపింది. ఈ వార్తలపై ట్రంప్ స్పందించారు. మరోవైపు, అమెరికాతో చర్చలు పునఃప్రారంభం కావాలంటే భవిష్యత్తులో తమపై ఎలాంటి దాడులు చేయబోమని స్పష్టమైన హామీ ఇవ్వాలని ఇరాన్ డిమాండ్ చేస్తోంది. చర్చల కోసం ట్రంప్ కార్యవర్గం మధ్యవర్తుల ద్వారా తమకు సందేశాలు పంపుతోందని ఇరాన్ విదేశాంగ శాఖ సహాయ మంత్రి మాజిద్ తక్త్ రావంచి బీబీసీకి వెల్లడించారు.

# దక్షిణాసియా క్వాంటం కేంద్రంగా అమరావతి


మొదటి పేజి తరువాయి



ఈ వర్క్?షాష్?న?కు ఐటీ, ఫార్మా, వాణిజ్య, నిర్మాణ రంగాలకు చెందిన దిగ్గజ కంపెనీల ప్రతినిధులు, కేంద్ర ప్రభుత్వంలోని ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఇందులో పాల్గొనేందుకు విజయవాడ వచ్చిన శాస్త్రవేత్తలు, ఆవిష్కర్తలు, పెట్టుబడిదారులకు హృదయపూర్వక స్వాగతం పలుకుతున్నట్లు మంత్రి నారా లోకేశ్ తెలిపారు. క్వాంటం టెక్నాలజీకి ప్రపంచ కేంద్రంగా అమరావతిని మార్చేందుకు కట్టుబడి ఉన్నట్లు స్పష్టం చేశారు. అందరం కలిసికట్టుగా భవిష్యత్?ను రూపొందిద్దామని లోకేశ్ పిలుపునిచ్చారు. "చంద్రబాబు మొదటి చాప్టర్ ప్రారంభించినప్పుడు నేను ఏడో తరగతి. అప్పుడు ఐటీలో ఏం చేస్తున్నారనేది నాకు అర్థం కాలేదు. సాంతికేత విప్లవంలో చంద్రబాబు రెండో చాప్టర్ చూడబోతున్నందుకు నేను చాలా అదృష్టవంతుడిని. ఆయన మొదటిసారి క్వాంటం టెక్నాలజీ గురించి చెప్పినప్పుడు చుట్టూ ఉన్నవారిలో 99శాతం మందికి అదేంటో అర్థం కాలేదు. స్టాన్?ఫోర్డ్‌లో ఎంబీఏ చేసి ప్రపంచబ్యాంకులో పనిచేసిన నాకు కూడా అదేదో పజిల్ అనిపించింది. మేమంతా చాట్ జీపీటీకి వెళ్లి వెతికాం. దార్శనిక నాయకుడి సారథ్యంలో పనిచేసే అవకాశం అరుదుగా వస్తుంది." – లోకేశ్, ఐటీ శాఖ మంత్రి సాంకేతికతకు పెద్దపీట : రాజధానికి అనేక ఐటీ సంస్థలు వస్తున్నట్లు లోకేశ్ వివరించారు. అధునాతన సాంకేతిక కేంద్రంగా అమరావతిని మారుస్తామన్నారు. క్వాంటం టెక్నాలజీపై మరింత దృష్టి పెడుతున్నామని తెలిపారు. అమరావతికి రావాలని స్టార్టప్ సంస్థలను ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. చంద్రబాబు విజనరీ లీడర్‌షిప్ గురించి అందరికీ తెలుసని ఆయన ఎప్పుడూ సాంకేతికతకు పెద్దపీట వేస్తారని లోకేశ్ వెల్లడించారు. 'చంద్రబాబు తదుపరి వర్షన్‌ను దేశం చూడబోతోంది. ఆ చరిత్రకు మేమూ సాక్ష్యంగా నిలవబోతున్నాం. తగిన మానవ వనరులు లేకుండా భవిష్యత్‌లో క్వాంటం టెక్నాలజీ విస్తరణ సాధ్యం కాదు. అందుకే రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల్లో ఏఐ, క్వాంటం టెక్నాలజీని సిలబస్ ప్రవేశపెట్టబోతున్నామని చెప్పడానికి గర్విస్తున్నాను. ఇది ఏపీని క్వాంటం టెక్నాలజీకి మేథోకేంద్రంగా మారుస్తుంది. అమరావతి నాలెడ్జ్? సిటీలో క్వాంటం పరిశోధనా జోన్‌ను అభివృద్ధి చేస్తాం. ఎల్?అండ్?టీ, ఐబీఎం, డీఆర్‌డీఓ సహకారంతో క్వాంటం స్టార్టప్‌లు, ల్యాబ్స్,విదేశీ పరిశోధనాకేంద్రాలు, ప్లగ్?అండ్?ప్లే పరిశోధనా కేంద్రాలకు ఏకగవాక్ష విధానంలో అనుమతులిస్తాం' అని లోకేశ్ వ్యాఖ్యానించారు.

# బంకర్ బస్టర్ల దిశగా..భారత్ అడుగులు

మొదటి పేజి తరువాయి



ఇటీవలి ప్రపంచ సంఘర్షణల నుంచి పాఠాలు నేర్చుకుంటూ.. భారత్ సైతం బంకర్ బస్టర్ క్షిపణుల తయారీకి ముందడుగు వేస్తున్నట్లు అధికారిక వర్గాలు వెల్లడిస్తున్నాయి. బంకర్-బస్టర్ సామర్థ్యాలను అభివృద్ధి చేయడానికి భారత ప్రభుత్వం తన ప్రయత్నాలను వేగవంతం చేస్తున్నట్లు తెలిపాయి. భూగర్భ లక్ష్యాలను ఛేదించగల శక్తివంతమైన కొత్త క్షిపణి వ్యవస్థను నిర్మించడం ద్వారా భారత్ భవిష్యత్ యుద్ధాలకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఇందుకుగాను డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ అగ్ని-5 ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి సంస్కరణను అభివృద్ధి చేస్తోంది. ఇది 5,000 కిలోమీటర్ల కంటే ఎక్కువ పరిధిని కలిగి ఉంటుంది. అయితే ప్రస్తుతం రూపొందించనున్న కొత్త వేరియంట్ 7500 కిలోగ్రాముల భారీ బంకర్-బస్టర్ వార్‌హెడ్‌ను మోయగలిగే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. ఈ క్షిపణి పేలడానికి ముందు 80 నుంచి 100 మీటర్ల భూగర్భంలోకి చొచ్చుకుపోగలదని సంబంధిత వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఇటీవల అమెరికా ఇరాన్‌పై 'జీబీయూ-57 ఏ/బీ' అనే ఆరు భారీ ఆర్డినెన్స్ పెనట్రేటర్ బాంబులు ప్రయోగించింది. ఈ బాంబులు ఒక్కొక్కటి 13,600 కిలోల బరువుంటాయి. భూమిలోకి ముందుగా 61 మీటర్ల మేర చొచ్చుకెళ్లి.. ఆపై ఇవి పేలుతాయి. ఒకేచోట ఒకదాని వెంట ఒకటిగా ఈ బాంబులను జారవిడిస్తే.. చాలా లోతుగా నష్టం కలిగించవచ్చు. వీటిలో సంప్రదాయ వార్‌హెడ్‌లే ఉంటాయి. ఒక్కో బాంబు ఖరీదు 20 మిలియన్ డాలర్ల వరకు ఉంటుంది. ఈ బాంబులకు దీటుగా భారత్ స్వదేశీ పరిజ్ఞానంతో బంకర్ బస్టర్లను రూపొందించడమే లక్ష్యంగా పెట్టుకుంది. వీటిని మోసుకెళ్లడం కోసం కోసం విమానాలపై ఆధారపడడానికి బదులుగా బంకర్ బస్టర్‌ను 'క్షిపణి-బట్టర్'గా రూపొందించేందుకు ప్రణాళిక చేస్తున్నట్లు తెలుస్తోంది. దీని వల్ల ఖర్చు కూడా తగ్గే అవకాశం ఉంటుంది. ఇందులో భాగంగా రెండు అగ్ని-5 నూతన రకాలను అభివృద్ధి చేస్తున్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. వీటిలో ఒకటి భూమిపై ఉన్న లక్ష్యాల కోసం రూపొందిస్తుండగా..మరొకటి భూగర్భంలోని లక్ష్యాలను ఛేదించగలిగేదిగా ఉండనుంది. పాకిస్థాన్, చైనా వంటి శత్రు దేశాలలోని కమాండ్-అండ్-కంట్రోల్ కేంద్రాలు, భూగర్భ క్షిపణి, సైనిక స్థావరాలను ధ్వంసం చేయడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయి. వీటిని హైపర్‌సోనిక్ ఆయుధాలుగా వర్గీకరిస్తారు.

# సంపాదకీయం

## విషం.. విషాదం.. గుణపాఠం

పాకిస్థాన్ నుంచి ఏం నేర్చుకోగలం? ప్రస్తుత పరిస్థితుల్లో ఈ ప్రశ్నే అసంబద్ధంగా అనిపిస్తుంది! పహల్గాం దారుణం.. ఆపరేషన్ సిందూర్ తర్వాత పాక్ వ్యతిరేక ఉద్వేగాల్లో ఊగిపోవటమే ఎక్కువ కనపడుతోంది. ఉద్వేగాల్లో ఊగిపోతున్నప్పుడు తార్కిక ఆలోచన మందగిస్తుంది. గతం%-%వర్తమానం మధ్య సంబంధాలను పట్టించుకోలేం. దీర్ఘకాలిక దృష్టితో వ్యవహారాలను చూడలేం. నిలకడగా విషయాల లోతుల్లోకి వెళ్లలేం. ఇవన్నీ అవగాహనకు అడ్డంకులుగా నిలిచే మాట నిజమే! ఈ లోటుపాట్లు ఉన్నా ఉద్వేగభరిత వాతావరణం వాస్తవాల తీరంవైపు వెళ్లేందుకూ కొంత తోడ్పడుతుంది. దేశాల చరిత్రల నుంచి గుణపాఠాలు నేర్చుకునేలా చేస్తుంది. నియంతృత్వ రాజ్యం కిరాతకాల నుంచీ మతతత్వ ఉన్మాదాల నుంచీ, మైనారిటీల దారుణ అణచివేతల నుంచీ దూరంగా ఉందామనుకుంటే పాకిస్థాన్ నుంచి మనం నేర్చుకునేది చాలానే ఉంటుంది. మతం ఏదైనా కావచ్చు. దాన్ని రాజకీయ ప్రయోజనాలకూ, ప్రభుత్వ విధానాలకూ ఆధారం చేసుకుంటే జరిగే నష్టం భారీగా ఉంటుంది. మెజారిటీ మతోన్మాదంతో పౌరహక్కులు హరించుకుపోతాయి. మతంలో మంచిచెడులు ఉన్నాయని చెప్పటమే జాతి వ్యతిరేకత అయిపోతుంది. మతాన్ని వ్యతిరేకించటం దేశద్రోహంగా మారిపోతుంది. లౌకిక వాదం విదేశీ సిద్ధాంతంగా ముద్రపడుతుంది. పాశ్చాత్య వైపరీత్యంగా సామ్యవాద దృక్పథంపై వ్యతిరేక ప్రచారం జరుగుతుంది. స్వేచ్ఛా ఆలోచనలకూ, ప్రయోగాలకూ సంకెళ్లు పడతాయి. మొత్తంగా దేశమే ఆలోచనలపరంగా అధోగతి వైపుగా అడుగులు వేస్తుంది. మానవ మేధే సంకుచితమై పోతుంది. ఈ విపరిణామాలన్నిటికీ పాకిస్థాన్ ఎలా రంగస్థలంగా మారిపోయిందో వివరిస్తూ ఆ దేశానికే చెందిన ప్రముఖ పరిశోధకురాలు ఫరానాజ్ ఇస్పాహానీ అద్భుతమైన పుస్తకం రాశారు. పాకిస్థాన్ అంటే పవిత్రభూమి అనే అర్థమూ ఉంది. అట్లాంటి పవిత్రభూమిని మరింత పవిత్రంగా మారుస్తామనే లక్ష్యంతో మతతత్వవాదులు ఒడికట్టిన దారుణాలను 'ప్యూరిఫయింగ్ ద ల్యాండ్ ఆఫ్ ద ప్యూర్'లో లోతుగా విశ్లేషించారు. అమెరికాలోనూ నివసించి ఆ తర్వాత పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ తరపున ఒక దఫా నేషనల్ అసెంబ్లీకీ ఫరానాజ్ ఎన్నికయ్యారు. అయినా తాను ఒకనాడు ప్రాతినిధ్యం వహించిన పార్టీ తప్పిదాలనూ, వైఫల్యాలనూ, పరిమితులనూ నిశితంగా విమర్శించారు. ఇస్లామిక్ తీవ్రవాదానికి అల్పసంఖ్యాక వర్గాలు.. పాక్‌లోలాగా భారీగా బలి అవ్వటం ఎక్కడా జరగలేదు. 1947 నాటి భారత నాయకత్వం పాకిస్థాన్ ఒక రాజ్యంగా మనుగడ సాగిస్తుందని భావించలేదు. ఎప్పటికైనా అది భారత్‌లో మళ్లీ కలవక తప్పదనే ప్రకటనలు అప్పుడు చాలా వెలువడ్డాయి. వాటికి భిన్నంగా పాకిస్థాన్ ఇప్పటికీ ఒక రాజ్యంగా కొనసాగుతూ ఉండొచ్చు. కానీ ప్రజాస్వామ్యయుగంలో ఆధునిక విలువలపరంగా పాకిస్థాన్ విఫల దేశంగానే మిగిలిపోయింది. ఆధిపత్య వర్గాలు మతాన్ని ఆయుధంగా చేసుకుని అధికారాన్ని నిలుపుకొనే ప్రయత్నాల్లో ఆలోచనలూ, ప్రవర్తనలూ ఎంతటి విషతుల్యంగా మారిపోతాయనటానికి పాకిస్థాన్‌ను ఉదాహరణగా చెప్పుకొన్నా ఆ ప్రమాదం భారత్‌కు పూర్తిగా లేదనీ భరోసా ఇచ్చుకోలేం. మతంకోణంతో ఆలోచించటం ఇటీవల కాలంలో పెరిగిపోతోందని ఎన్నో అధ్యయనాలు చెబుతున్నాయి. పాఠశాలలూ, కళాశాలల బోధనల్లో ఏకపక్ష చరిత్రలూ, వక్రీకరణలూ పెరిగిపోతున్నాయి. హిందూ%-%ముస్లిం సంస్కృతులూ పరస్పర విరుద్ధమైనవేనంటూ వ్యాఖ్యానాలూ, రెండిటి మధ్యా వెయ్యేళ్లకు పైగా సంఘర్షణలూ సాగుతున్నాయంటూ సూత్రీకరణలూ వెల్లువెత్తుతున్నాయి. హిందూ సంస్కృతికి అందరూ లోబడి మసలాలనే వాదనలూ బలపడుతున్నాయి. మతాలు మనుషులకు కొత్తకాదు. భిన్న దేవతారాధనలూ కొత్తకాదు. ఒక మత ఆధిపత్యానికి పెద్దపీట వేసే మతతత్వాలు మాత్రం కొత్తవైనవి. రాజకీయాలు, అధికార తాపత్రయాలు లేకుండా మతతత్వాలు ఊపిరిపోసుకోలేవు. అవి లేనిదే వాటిని ఆచరణలో పెట్టే శక్తులు వ్యవస్థీకృతంగా వ్యవహరించలేవు. 1949లో ప్రకటించిన రాజ్యాంగ లక్ష్యాల తీర్మానంతోనే పాకిస్థాన్‌లో మతతత్వ రాజకీయాలకు పునాది పడింది. ఇస్లామిక్ రాజ్యాన్ని ఏర్పాటుచేయటమే రాజ్యాంగ రచన లక్ష్యంగా ఆ తీర్మానం పేర్కొంది. దాన్ని పాక్ రాజ్యాంగ సభ ఆమోదించింది. పాకిస్థాన్ ఏర్పాటుకు కీలక సూత్రధారి అయిన జిన్నా అప్పటికే మరణించారు. జిన్నా బతికి ఉంటే దాన్ని ఆమోదించేవారా? వ్యతిరేకించేవారా? అన్న విషయంపై ఇప్పటికీ ఏకాభిప్రాయం లేదు. హిందువులూ ముస్లింలూ రెండు విభిన్న జాతులకు చెందుతారనే సిద్ధాంత ప్రచారంతో పాకిస్థాన్ ఏర్పాటు కోసం జిన్నా రాజకీయ వ్యూహాలకు పదునుపెట్టటం తీవ్ర మత విభజనపరమైన ఆలోచనలకు దారితీసింది. అందులో సందేహం లేదు. కానీ ప్రత్యేక దేశంగా పాకిస్థాన్ ఏర్పాటు ఖాయమని తేలిపోయిన తర్వాత జిన్నా ద్విజాతి సిద్ధాంతం గురించి మాట్లాడలేదు. పాకిస్థాన్ రాజ్యాంగ సభలో 1947 ఆగస్టు 11న చేసిన ఉపన్యాసంలో మతానికి, రాజ్యానికి సంబంధంలేదని స్పష్టంగా వ్యాఖ్యానించారు. కుల, మత, జాతుల ఆధారంగా పాక్ ప్రభుత్వ వ్యవహారాలు ఉండవనీ ప్రతి పౌరుడికీ తాననుకున్న రీతిలో గుడికి, మసీదుకు, చర్చికి వెళ్లే స్వేచ్ఛ ఉందనీ చెప్పారు. నవీన పాకిస్థాన్‌లో హిందువు హిందువుగా ఉండడనీ, ముస్లిం ముస్లింగా ఉండడనీ, క్రిస్టియన్ క్రిస్టియన్‌గా ఉండడనీ, ప్రతి వ్యక్తీ పౌరుడుగా మాత్రమే గుర్తింపు పొందుతాడనీ మతం వ్యక్తిగత విశ్వాసానికి మాత్రమే పరిమితమవుతుందనీ ఘనంగా చెప్పారు. అందుకు అనుగుణంగా గవర్నరు జనరల్‌గా ఉండగా కొన్ని నిర్ణయాలూ తీసుకున్నారు.

# ఇదెక్కడి దౌత్యనీతి?!



దేన్నయినా ఒకటికి పదిసార్లు చెబితే అది నిజమై కూర్చుంటుందని, ప్రపంచం దాన్ని మాత్రమే విశ్వసిస్తుందని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ గట్టిగా నమ్ముతున్నట్టున్నారు. పాకిస్తాన్ ఉగ్ర ఎత్తుగడను తిప్పికొట్టడానికి మన దేశం 'ఆపరేషన్ సిందూర్'తో అక్కడి ఉగ్రవాద శిబిరాలపై వైమానిక దాడులు నిర్వహించింది. దానికి ప్రతిగా భారత్‌పై పాక్ సైన్యం చేసిన దాడుల్ని తిప్పి కొట్టడంతోపాటు పాకిస్తాన్ వైమానిక స్థావరాలను ధ్వంసం చేసింది. గత నెల 6న మొదలై 9వరకూ సాగిన ఈ ఘర్షణలు... ఇరుపక్షాలూ 11న కాల్పుల విరమణ ప్రకటించటంతో ముగిశాయి. కానీ ట్రంప్ వేరే పనిలేనట్టు ఆనాటి నుంచీ 'కాల్పుల విరమణ' తన ఘనతేనంటూ చెప్పుకు తిరుగు తున్నారు. అక్కడితో ఆగలేదు. సంధి కుదుర్చుకోనట్టయితే వాణిజ్య ఒప్పందం ఉండబోదని భారత్‌ను హెచ్చరించాకే ఇది సాధ్యమైందని చెబుతున్నారు. మన దేశం దాన్ని ఖండించినప్పుడు 'అవును... నిజమే. వారిద్దరూ మాట్లాడుకొని సంధి కుదుర్చుకున్నారు. ఇందులో మాపాత్ర లేద'ని నాలుక మడతేస్తుంటారు. మళ్లీ నాలుగు రోజులు గడిచేసరికల్లా పాత పాటే అందుకుంటారు. భారత్, పాకిస్తాన్‌లు కాల్పుల విరమణ ప్రకటించటానికి కొన్ని గంటల ముందు ట్రంప్ ఆ సంగతి వెల్లడించటమైతే వాస్తవం. ప్రకటించటంలో రెండు దేశాలూ కొంత వ్యవధి తీసుకోవటాన్ని ఆసరా చేసుకున్న ట్రంప్ దాన్ని తన ఖాతాలో వేసుకున్నారు. తాజాగా బుధవారం మరోసారి ఆ పనే చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం 35 నిమిషాలసేపు ఆయనతో ఫోన్‌లో సంభాషించారు. 'కాల్పుల విరమణ ప్రతిపాదన ఏ దశలోనూ మీ నుంచి రాలేదు. అలాగే వాణిజ్య ఒప్పందం గురించి ఇంతవరకూ మీ దేశంతో చర్చించలేదు' అని వివరణనిచ్చారు. అక్కడితో అయిందనుకుంటే... మరికొన్ని గంటలు గడిచాక మరోసారి ట్రంప్ పాత పాటే వినిపించారు. రష్యా%-%ఉక్రెయిన్‌ల మధ్య కొనసాగుతున్న భీకర యుద్ధాన్ని ఆపటానికి ప్రయత్నించి ఆయన అభాసుపాలయ్యారు. అక్కడ యథావిధిగా పోరు సాగుతోంది. గాజాలో ఇప్పటికి 56,000 మంది పౌరుల్ని ఊచకోత కోసిన ఇజ్రాయెల్‌పై చర్యకు అడ్డుపడటమే కాదు... వారంరోజుల క్రితం దాన్ని ఉసిగొల్పి ఇరాన్‌పై దాడులు చేయించారు. ప్రతి దాడులు చేస్తున్న ఇరాన్‌ను బెదిరిస్తున్నారు. పైగా ఆ దేశంపై సైనిక దాడికి పథక రచన చేస్తున్నారు. పశ్చిమాసియా ఊబిలోకి దేశాన్ని దించవద్దంటూ స్వదేశంలో, స్వపక్షంలో అనేకులు హెచ్చరిస్తున్నా ట్రంప్‌కు పట్టడం లేదు. ఇలాంటి వ్యక్తి భారత్, పాకిస్తాన్‌ల మధ్య సంధి కుదిర్చానని ఎలా చెప్పుకుంటారో అనూహ్యం. కశ్మీర్ సమస్యపై గానీ, భారత్%-%పాక్‌ల మధ్య ఉన్న ఇతరేతర సమస్యలపై గానీ మూడో పక్షం జోక్యాన్ని అంగీకరించ బోమని దశాబ్దాలుగా భారత్ చెబుతూనే ఉంది. కేంద్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా ఈ వైఖరే కొనసాగుతోంది. తాజాగా మోదీ ప్రభుత్వం దీన్ని మరికాస్త సవరించింది. మూడో పక్షం జోక్యాన్ని ఒప్పుకోబోమని చెబుతూనే మున్ముందు పాకిస్తాన్‌తో చర్చలంటూ జరిగితే ఆక్రమిత కశ్మీర్(పీఓకే) పైనా, ఉగ్రవాదుల అప్పగింత పైనా మాత్రమేనని స్పష్టం చేసింది. ట్రంప్‌తో సంభాషించినప్పుడు పెహల్‌గామ్ ఉగ్రదాడి, ఆ తర్వాత జరిగిన 'ఆపరేషన్ సిందూర్' మొదలుకొని అన్ని విషయాలూ మోదీ పూసగుచ్చినట్టు చెప్పారని, ఇక నుంచి ఉగ్రదాడిని పరోక్ష యుద్ధంగా పరిగణించదల్చుకోలే దని, దాన్ని యుద్ధంగానే చూస్తామన్నారని మన విదేశాంగ కార్యదర్శి మిస్రీ తెలియజేశారు. జిత్తులమారితనం దౌత్యం అనిపించుకోదు. స్పష్టంగా, పారదర్శకంగా, అరమరికలు లేకుండా వ్యవహరించినప్పుడే ఎంతటి సంక్లిష్ట సమస్యయినా దారికొస్తుంది. దౌత్యం విజయవంతమవుతుంది. బెదిరింపులకు దిగటం, బెదిరించానని గొప్పలుపోవటం దౌత్యమెలా అవుతుంది? తన వ్యాపారాన్ని విస్తరించుకోవటానికీ, ప్రత్యర్థులపై పైచేయి సాధించటానికీ పూర్వాశ్రమంలో నేర్చు కున్న కళలన్నీ ట్రంప్ వైట్‌హౌస్‌లో ప్రదర్శిస్తున్నట్టు కనబడుతోంది. దీన్ని వదిలించుకోనట్టయితే నవ్వులపాలవుతానన్న ఆలోచన ఆయనకు స్ఫురిస్తున్నట్టు లేదు. ఉగ్రవాదులకు పాక్ సైన్యం ఊత మిస్తున్న వైనం స్పష్టంగా కనబడుతున్నా ఆ దేశ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్‌కు బుధవారం విందుకు ఆహ్వానించారు. అది ఆయన ఇష్టం. కానీ అదే రోజు మోదీ అక్కడుండాలని కోరుకోవటం, వేరే దేశాల పర్యటన రద్దుచేసుకుని వాషింగ్టన్ రమ్మనటం హుందాతనం అనిపించుకుంటుందా? పర స్పరం కత్తులు దూసుకుంటున్న వైరిపక్షాలను ఒకేసారి పిలవటం తెలివితక్కువతనం అను కోవాలా? అతి తెలివి అనుకోవాలా? ఒకపక్క కశ్మీర్ సమస్యను అంతర్జాతీయం చేయటం సమ్మతం కాదని మన దేశం పదే పదే చెబుతున్నా ఈ మూర?త్వం దేనికి? రేపో మాపో ఇరాన్‌పై తాము దండెత్తితే రీఫ్యూయలింగ్ కోసం పాకిస్తాన్ అవసరపడుతుంది. అందుకోసం ఆ దేశాన్ని దువ్వుతూ మనల్ని ఉద్ధరించటానికి కంకణం కట్టుకున్నట్టు ఈ కపటనాటకం ఎందుకు? జీ7 శిఖరాగ్ర సదస్సు నుంచి హడావిడిగా నిష్క్రమించనట్టయితే, అక్కడ మోదీ ప్రసంగాన్ని నేరుగా విన్నట్టయితే ట్రంప్‌కు విషయం కాస్తయినా అర్థమయ్యేది. ఉగ్రవాదంపై ద్వంద్వ ప్రమా ణాలు పాటిస్తున్న పాశ్చాత్య దేశాలను మోదీ నిశితంగా విమర్శించారు. సొంత కారణాలతో కొన్ని దేశాలపై ఆంక్షలు పెడుతూ, ఉగ్రవాదుల్ని ఉసిగొల్పే దేశాలను మాత్రం నెత్తిన పెట్టుకుంటున్నారని మోదీ చెప్పారు. అయినా ట్రంప్ ధోరణి మారలేదు. ఈ పరిస్థితుల్లో ఇరాన్‌తో సహా అన్ని అంతర్జాతీయ అంశాల్లోనూ స్వతంత్ర విధానం పాటించటమే మనకు శ్రేయస్కరం. ద్వంద్వ నీతిని అనుసరించేవారికి తమ స్థానం ఏమిటో చెప్పనట్టయితే మనమే నష్టపోతాం.

# బనకచర్లపై ఈ ద్వంద్వ వైఖరి ఎందుకు?




గోదావరి నీరు సముద్రంలోకి పోయినా పర్వాలేదు.. కానీ దిగువన ఉన్న ఆంధ్రప్రదేశ్ మాత్రం వాడుకోవడానికి వీల్లేదంటూ అడ్డంగా వాదిస్తున్నారు బీఆర్ఎస్ నాయకులు.. తెలంగాణకు అన్యాయం జరుగుతోందంటూ నీళ్ల రాజకీయం చేసి మరోసారి సెంటిమెంట్ రెచ్చగొట్టి రాజకీయం జుర్రు కోవాలని చూస్తున్నారు.. గోదావరి వృధా జలాలపై జల రాజకీయాలు చేసి రాజకీయ లబ్ది పొందా లన్న ధోరణి వారిలో కనపడుతోంది.

**ఇంజనీరింగ్ అంటే చదువు కాదు..**

**జీవితాన్ని మార్చే అవకాశం!**

గోదావరి నీళ్ల తరలింపు అంశం రాజకీయాలు చేసి, తెలంగాణా ప్రజల్లో భావోద్వేగాలు, సెంటిమెంటును రెచ్చ గొట్టి రాజకీయంగా బతకాలన్న దురాశతోనే నీటి నిప్పు రాజేస్తున్నారు. గోదావరి నుండి సముద్రంలోకి పోతున్న అపారమైన వరద నీటిని వాడుకునేందుకు గోదావరి బనకచర్ల అనుసంధానం రూపకల్పన చేశారు సీఎం చంద్రబాబు.. కానీ ఈ అనుసంధానంపై తెలంగాణ యాగీ చేయడం దురదృష్టకరం. ఏ నదీ అయినా పరీవాహక ప్రాంతంలో చిట్టచివరన ఉండే రాష్ట్రానికి మిగులుతో పాటు వరద జలాలపై హక్కును సహజ న్యాయ సూత్రాల ప్రకారం ట్రిబ్యునల్ కల్పిస్తాయి.

**- చెట్టుకు కట్టేసి కొడితే.. డబ్బు తిరిగొస్తుందా?**

**వృధా నీటిపై ఇంత రాద్ధాంతమా..?**

గోదావరి బనకచర్ల అనుసంధానంపై బీఆర్ఎస్ మొదట రగడ మొదలు పెట్టింది. ఆ పార్టీ మీడియాలో ప్రతిరోజూ వరస బెట్టి ఈ అనుసంధానంపై ఆంధ్రప్రదేశ్‌కు వ్యతిరేక కథనాలు రాస్తూ విషం కక్కుతుంది. ఇప్పటి వరకు కృష్ణానది నీళ్లన్నీ దోచుకుపోయారని, ఇప్పుడు గోదావరి నీళ్లపై కన్ను పడిందంటూ సెంటిమెంట్ రెచ్చగొడుతూ తప్పుడు కథనాలు రాస్తున్నారు.. ఎగువ రాష్ట్రం తెలంగాణా ఉపయోగించుకోగా మిగిలిన నీరు మాత్రమే కిందకు పోతుందన్న ఇంగితం కూడా లేకుండా బీఆర్ఎస్ వ్యవహరిస్తూ తప్పుడు ప్రచారం చేస్తుంది. బీఆర్ఎస్ చేస్తున్న ప్రచారంతో తామెక్కడ వెనుకబడిపోతామోననే భయంతో తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కూడా బీఆర్ఎస్‌కు వంత పాడుతూ గోదావరి -బనక చర్ల అనుసంధానానికి తాము వ్యతిరేకమని మొదలుపెట్టి కేంద్రానికి ఫిర్యాదులు చేస్తున్నారు.

గత విమాన ప్రమాదాల నుండి మనమేం నేర్చుకోమా?

తెలంగాణకు ఏ నష్టం లేదు..

గోదావరి-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుతో ఎగువ రాష్ట్రం తెలంగాణకు ఎటువంటి నష్టం లేదు. కేవలం సముద్రంలోకి వృధాగా పోతున్న వరద నీటిని మాత్రమే తరలిస్తామని ఏపీ ప్రభుత్వం చెబుతుంది. కానీ రాజకీయ దురు ద్దేశంతో ఈ ప్రాజెక్టును అడ్డుకోవాలని బీఆర్ఎస్ నాయకులు కేంద్రానికి ఫిర్యాదులు చేస్తూ మొండిగా వ్యతిరేకిస్తున్నారు. తెలంగాణ ప్రాజెక్టులకు సీఎం చంద్రబాబు ఎన్నడూ వ్యతిరేకించలేదు. అయినా చంద్రబాబు తెలంగాణా ప్రాజెక్టులను ఆడుకొన్నట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. బీఆర్ఎస్ నాయకులు.. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై జరుగుతున్న విచారణను డైవర్ట్ చేసేందుకే బీఆర్ఎస్ నేతలు బనకచర్ల ప్రాజెక్టుపై విషం కక్కుతున్నారు..

బస్టాప్‌లను.. మెరుగుపరచండి!

ఇచ్చిపుచ్చుకునే ధోరణితో వ్యవహరించి..

2019లో జగన్- కేసీఆర్ హైదారాబాద్‌లో ప్రగతి భవన్‌లో సమావేశం అయి అలై బలై నిర్వహించారు.. ఏపీ ప్రజలకు ప్రయోజనం కలిగించేలా అన్నీ అంశాల్లో ఇచ్చి పుచ్చుకొనే ధోరణితో వ్యవహరిస్తామని ఆదర్శాలు వల్లించారు. రెండు రాష్ట్రాల మధ్య ఖడ్గ చాలనం కాదు, కరచాలనం కావాలి.. కత్తులు దూసేది లేదు. చేతులు కలుపుతాం అని పొరుగు రాష్ట్రాలతో ఇచ్చి పుచ్చుకునే విధంగా వ్యవహరిస్తాం అన్నారు కేసీఆర్. దశాబ్దాల సాగునీటి కష్టాలను దూరం చేసేందుకు గోదావరి నీటిని శ్రీశైలం ప్రాజెక్టుకు తరలించాలని ఇద్దరు సీఎంలు నిర్ణయించారు. కృష్ణా నదిలో నీటి లభ్యత తక్కువని అందుకే గోదావరి నీటిని ఉపయోగించుకుని రాయల సీమ, తెలంగాణా ప్రాంతాల సాగునీటి సమస్యను పరిష్కరించాలని రెండు ప్రభుత్వాలు వేసిన ఈ అడుగు దేశానికి ఆదర్శంగా నిలుస్తుందంటూ ఇద్దరు ముఖ్యమంత్రులు ఆనాడు సుద్దులు చెప్పారు.. కానీ ఓడిపోయాక ప్రాజెక్టుల నిర్మాణం విషయంలో రాజకీయాలు చేసి సెంటిమెంట్ రెచ్చగొట్టి రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నారు.

జల రాజకీయం ఇంకా ఎన్నాళ్లు..?

బీఆర్ఎస్ నాయకులకు భావోద్వేగం, సెంటిమెంట్ లేకుండా పూటగడవదు. రాజకీయ మనుగడ లేదు.. వారు సెంటిమెంట్‌ను రగిలించడమే లక్ష్యంగా జల రాజకీయం చేస్తున్నారు.. సముద్రంలోకి వృధాగా పోతున్న జలాలనే బనకచర్ల తీసుకెళ్తుంటే తెలంగాణకు జరిగే నష్టం ఏమిటో అర్థం కావడం లేదు. తెలంగాణాలో గోదావరిపై కాళేశ్వరం ప్రాజెక్ట్ కింద మేడిగడ్డ బ్యారేజీ, అన్నారం బ్యారేజీ, సుందిళ్ల బ్యారేజీ కట్టారు. మహారాష్ట్రలో పుట్టిన గోదావరి తెలంగాణలోని బాసర, మంథని, కాళేశ్వరం, ధర్మపురి, భద్రాచలం మీదుగా ఆంధ్రప్రదేశ్‌కి వెళ్తుంది. భద్రాచలం దాటిన తర్వాత ఇక ఆ నీరంతా రాజమండ్రి, అంతర్వేది మీదుగా సముద్రంలో కలుస్తుంది. ఏపీలో గోదావరిపై ధవళేశ్వరం మాత్రమే ప్రధాన ప్రాజెక్ట్ వుంది. ప్రస్తుతం పోలవరం నిర్మాణంలో ఉన్నది.

సీమ కరువును తీర్చే ప్రాజెక్ట్

రాయలసీమ రైతుల అవసరాల దృష్ట్యా, గోదావరి నీళ్ళ తరలించడం ద్వారా పల్నాడు, రాయలసీమ, వెలుగొండ, ప్రకాశం జిల్లాల సాగునీటి కష్టాలు తీర్చి రాయలసీమను కరువు రక్కసి నుండి కాపాడనున్నది బనకచర్ల ప్రాజెక్టు.. బనక చర్ల రాయలసీమ సాగునీటి జీవనాడి. పోలవరం - బనకచర్ల అనుసంధానం ద్వారా బనకచర్ల రెగ్యులేటర్‌కు గోదావరి వరద జలాలు తరలించి రాయలసీమను కరువు రక్కసి నుంచి రక్షించాలని సీఎం చంద్రబాబు సంకల్పించారు. వృధాగా పోతున్న విలువైన గోదావరి నది జలాలు సముద్రం పాలు అవుతున్న పరిస్థితుల్లో కృష్ణాకు, గోదావరి జలాలు తరలించి వృధా జలాలను సద్వినియోగం చేసేందుకు చంద్రబాబు భగీరథ ప్రయత్నం చేస్తుంటే.. సైంధవుల వలె అడ్డుపడుతున్నారు బీఆర్ఎస్ నాయకులు.

# ఆరోగ్య భాగ్యం... ఆనంద యోగం!



స్వామి వివేకానంద 1893 నాటి సర్వమత సమ్మేళనంలో 'యోగా'ను ప్రపంచానికి పరిచయం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ 121 ఏళ్ల తరవాత 2014 సెప్టెంబరు 27న ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశంలో 'అంతర్జాతీయ యోగా దినోత్సవం' ప్రతిపాదనను ముందుకు తెచ్చారు. దాంతో మరుసటి సంవత్సరం నుంచి ఏటా జూన్ 21న యోగా దినోత్సవం నిర్వహించడం మొదలైంది. ఇలా యోగా ఖ్యాతి విశ్వవ్యాప్తమైంది. స్వామి వివేకానంద 1893 నాటి సర్వమత సమ్మేళనంలో 'యోగా'ను ప్రపంచానికి పరిచయం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ 121 ఏళ్ల తరవాత 2014 సెప్టెంబరు 27న ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశంలో 'అంతర్జాతీయ యోగా దినోత్సవం' ప్రతిపాదనను ముందుకు తెచ్చారు. దాంతో మరుసటి సంవత్సరం నుంచి ఏటా జూన్ 21న యోగా దినోత్సవం నిర్వహించడం మొదలైంది. ఇలా యోగా ఖ్యాతి విశ్వవ్యాప్తమైంది. 'మనస్యేకం, వచస్యేకం, కర్మణ్యేకం మహాత్మానాం' అన్నది ఆర్యోక్తి. అంటే మనసులో ఉన్నదే చెప్పి, చెప్పిందే చేసేవారిని మహాత్ములు(గ్రేట్ సోల్)గా పరిగణిస్తారు. దీన్నే మనం త్రికరణశుద్ధిగా (మనసా, వాచా, కర్మణా) అంటాం. అంటే ఆలోచన, మాట, కర్మల్లో స్వచ్ఛత ఉండటం. త్రికరణశుద్ధిగా జీవించే జీవితం నిజాయతీ, శ్రద్ధ, సమైక్యతల ద్వారా ప్రశాంతతను, ఆనందాన్ని కలిగిస్తుంది. ఈ త్రికరణశుద్ధి లేదా స్వచ్ఛతను సాధించడం సాధ్యమేనా అంటే, అవుననే సమాధానం వస్తుంది. చిత్తశుద్ధి కోసం పతంజలి యోగశాస్త్రాన్ని, వాక్‌శుద్ధి కోసం పాణిని వ్యాకరణ శాస్త్రాన్ని, కర్మ (దేహ) శుద్ధి కోసం చరకుడు ఆయుర్వేద శాస్త్రాన్ని మనకు ప్రసాదించారు. ఇదే భారతదేశ గొప్పతనం. వాటిలో యోగశాస్త్రానికి విశేష ప్రాధాన్యముంది.

సాధన ద్వారానే సాధ్యం

అయిదు జ్ఞానేంద్రియాలు, అయిదు కర్మేంద్రియాలకు తోడు మనసు కలిపి మొత్తం పదకొండు ఇంద్రియాలు. వీటిలో అత్యంత క్లిష్టమైంది, చంచలమైంది మనసు (చిత్తం). అందుకే 'మనోజయః ఏవ మహాజయః' అన్నారు పెద్దలు. అంటే మనసును జయించడమే నిజమైన గొప్ప విజయం. ఆయుధాలు, బలంతో ఎదుటివారిని జయించడం కాకుండా వారి మనసు గెలుచుకుంటే ప్రపంచంపైనే విజయం సాధించవచ్చు. నిజానికి చిత్తశుద్ధిని పొందగలిగితే వాక్‌శుద్ధి, కర్మశుద్ధి సాధించడం సులువవుతుంది. ఎందుకంటే ఈ మూడింటిలో మనసును నిగ్రహించడమే చాలా కష్టం. దీనికి కారణం 'వృత్తి ప్రవాహ ఇతి చిత్తః' (ప్రవహించే లక్షణం కలది మనసు). ఈ ప్రవాహాన్ని పూర్తిగా ఆపలేకపోయినా, ఆనకట్ట వేసి మనకు నచ్చిన వైపు మళ్లించవచ్చు. మనసును వశపరచుకున్నప్పుడే ఇది సాధ్యం. యోగా ద్వారానే ఇది కుదురుతుంది.

ఉత్తమ వ్యక్తిత్వం, మానసిక ప్రశాంతత...

యమ, నియమ, ఆసన, ప్రాణాయామ, ప్రత్యాహార, ధారణ, ధ్యాన, సమాధి అనే ఎనిమిదింటిని ఆచరించడం ద్వారా సంపూర్ణ మనోనిగ్రహం సాధ్యమవుతుందని అష్టాంగయోగంలో పతంజలి పేర్కొన్నాడు. సమాజం కలిసి మెలిసి క్రమపద్ధతిలో శాంతియుతంగా సాగడానికి అవసరమైన అహింస, సత్యం, అస్తేయం (దొంగతనం చేయకపోవడం), ఆస్తిక్యం (భగవంతుడిపై విశ్వాసం), స్థైర్యం, క్షమ లాంటి ఆచరణాత్మక మార్గాలను యమ యోగాంగం సూచిస్తుంది. సమాజంలో ఎలా నడుచుకోవాలో ఇది బోధిస్తుంది. పరోపకారం, సంతుష్టి, అంతః, బాహ్యశౌచం, శ్రద్ధ, జపం, సహనం లాంటివి ఆచరించడం ద్వారా వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవడానికి నియమ యోగాంగం అక్కరకొస్తుంది. స్థిరంగా, సుఖంగా ఒకే స్థితిలో ఉండటమే ఆసనం. బలం, శరీరశుద్ధి, దీర్ఘాయుష్షును పెంపొందించే శారీరక భంగిమలు ఇందులో ఉంటాయి. ప్రాణం అంటే జీవక్రియ. ఆయామం అంటే పెంచడం. ప్రాణాయామం ద్వారా దోషాలు దగ్ధమవుతాయి. శ్వాస నియంత్రణకు సంబంధించిన సాధన వ్యవస్థ దీనిలో ఉంటుంది. మనసును, బుద్ధిని శాంతింపజేసి, వాటిని నిర్మలంగా ఉంచి, బాహ్య పరధ్యానాలను ఉపసంహరించుకుని, తద్వారా ఇంద్రియాలను నియంత్రించడం ప్రత్యాహారం. ఒకే విషయంపై ఏకాగ్రతను నిలపడం ధారణ. అంటే పరమాత్మ, ఒక బిందువు, చిహ్నం లేదా వస్తువుపై మనసును కేంద్రీకృతం చేసి ఏకాగ్రతను పొందడం. శరీరంలోని ఒత్తిడి హార్మోన్లను తగ్గించడం ద్వారా ధ్యానం మనసును ప్రశాంతంగా ఉంచుతుంది. జ్ఞాపకశక్తి, శ్రద్ధను మెరుగుపరచి శారీరక వ్యాధులను నియంత్రిస్తుంది. అష్టాంగయోగలో అతి ముఖ్యాంగమైన ధ్యానానికి కూడా నిరుడు అంతర్జాతీయ గుర్తింపు లభించింది. డిసెంబరు 21ని 'అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం'గా ఐక్యరాజ్య సమితి ప్రకటించింది. ధ్యాన స్థితిలో ధ్యానం, సాధకుడు, ఏకాగ్రత వేర్వేరుగా ఉంటాయి. ఈ మూడూ ఏకమైన స్థితే సమాధి. అనంత ఆనందం, ఆత్మసాక్షాత్కార నిజస్థితి ఇది. వ్యక్తి 'నేను' అనే భావన నుంచి, కోరికల నుంచి విముక్తి పొంది ఆత్మ నిజమైన స్వభావాన్ని తెలుసుకోవడం ఇందులో సాధ్యపడుతుంది.

## శ్రీరామిరెడ్డి త్రాగునీటి పథకం క్రింద పనిచేస్తున్న కార్మికులకు జీతాలు మరియు పి.ఎఫ్ చెల్లింపుల కొరకు నిధుల విడుదల

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్



అనంతపురము, : అనంతపురము జిల్లాలోని శ్రీరామిరెడ్డి త్రాగునీటి పథకం క్రింద పనిచేస్తున్న కార్మికులకు జీతాలు మరియు పి.ఎఫ్ చెల్లింపుల కొరకు ప్రభుత్వం నుంచి నిధులు విడుదల చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ ఐ.ఎ.ఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని కల్యాణదుర్గం, రాయదుర్గం నియోజకవర్గ పరిధిలో శ్రీరామిరెడ్డి త్రాగునీటి పథకానికి సంబంధించి రూ.374.46 లక్షలు మరియు మడకశిర నియోజకవర్గంనకు రూ.250 లక్షలు విడుదల చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటివరకు కళ్యాణదుర్గం, రాయదుర్గం మరియు మడకశిర కార్మికులకు సంబంధించి 2024-25 సంవత్సరమునకు సంబంధించి పూర్తి స్థాయిలో చెల్లింపులు జరిగినవనీ, మరియు గతములో ఆగివున్న 5 నెలల పి.యఫ్ బకాయిలు కూడా చెల్లించడం జరిగినదని, మిగిలివున్న బకాయిలు కూడా త్వరలో చెల్లించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో కార్మికులను దృష్టిలో ఉంచుకొని నిధులను విడుదల చేయడం జరుగుతున్నదని, మిగిలిన నిధులు కూడా త్వరలోనే విడుదల చేయడం జరుగుతుందన్నారు. కనుక ప్రజల శ్రేయస్సును దృష్టిలో వుంచుకొని కార్మికులు ఇకనైనా సమ్మె మానుకొని స్కీమును పనిచేయించడంలో సహకారం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నామని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## జిల్లా అధికారులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు పిజిఆర్ఎస్ అర్జీలను వ్యక్తిగతంగా పరిశీలించి పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,



అనంతపురం, : వివిధ శాఖల జిల్లా అధికారులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు పిజిఆర్ఎస్ అర్జీలను వ్యక్తిగతంగా పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో కలెక్టరేట్ కమాండ్ కంట్రోల్ రూమ్ అధికారులు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) సిబ్బందితో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ అర్జీలను వ్యక్తిగతంగా పరిశీలించాలని జిల్లా అధికారులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లకు తెలియజేయడం జరిగిందని, క్షేత్రస్థాయికి వెళ్లి అర్జీలను వ్యక్తిగతంగా తనిఖీ చేయని వారికి సోకాజ్ నోటీసులు జారీ చేయాలన్నారు. ప్రతివారం జిల్లా అధికారులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు ఒక పిజిఆర్ఎస్ అర్జీని వ్యక్తిగతంగా వెళ్లి ఖచ్చితంగా పరిష్కరించాలన్నారు. ఎస్డీసీలు, ఆర్డీవోలు రోజు ఏం చేస్తున్నారు అనే వివరాలను వాట్సాప్ ద్వారా తెలియజేయాలన్నారు. ఆయా శాఖల హెచ్వోడీలు వారి శాఖల పరిధిలో అర్జీలను తనిఖీ చేసి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పిజిఆర్ఎస్ అర్జీతోపాటు ఎంక్వయిరీ రిపోర్ట్, ఎండార్స్మెంట్, గ్రీవెన్స్ వివరాలు అందజేయాలన్నారు. ప్రతి నెల మొదటి వారం కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో బాగా పని చేసిన అధికారులను అభినందించాలన్నారు. అర్జీదారులకు అందించే ఎండార్స్మెంట్ లో తేదీతో సహా వివరాలు ఉండాలని, అర్జీదారుల వాట్సప్ కు ఎండార్స్మెంట్ వెళ్లాలని, ఈ విషయమై కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి యాదృచ్ఛికంగా ఫోన్ చేసి తనిఖీ చేయాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా ఐడి కార్డులు ధరించాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ.మాలోల, పిజిఆర్ఎస్ తహసీల్దార్ వాణిశ్రీ, కమాండ్ కంట్రోల్ రూమ్, పిజిఆర్ఎస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా డెంగీ నిర్ములన పై అవగాహన కార్యక్రమాలు.

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్,వి




అనంతపురం, : ప్రజలు డెంగి బారిన పడకుండా చూడవలసిన బాధ్యత వైద్య ఆరోగ్య సిబ్బందిపై ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, వి.పేర్కొన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని రెవిన్యూ భవన్ నందు జిల్లా రెవెన్యూ అధికారి మాలోల, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్ తో కలసి జాతీయ డెంగి మాసోత్సవాలు బ్యానర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేటి నుండి ఈ నెల 31 వ వరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మలేరియా విభాగం ఆధ్వర్యంలో జాతీయ డెంగి మాసోత్సవాలలో బాగంగా జిల్లా వ్యాప్తంగా డెంగీ నివారణ పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది, గ్రామ వార్డు సచివాలయాల సిబ్బంది, ఆశా కార్యకర్తలు ప్రతి గ్రామంలో ఇంటింటికి వెళ్లి డెంగీ వ్యాధి ఏ విధంగా సోకుతుంది, దాని లక్షణాలు ఎలా ఉంటాయి, దోమలు పెరగకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, దోమలు పుట్టకుండా నివారణ, ఇంటి పరిసరాల ప్రాంతాలలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమలు వ్యాప్తంగా చెంద కుండ నిర్మూలనకు ఎలాంటి చర్యలు చేపట్టాలని, ఇంటి చుట్టుపక్కల నీటి నిలువ లేకుండా చూసుకోవాలని, ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని వంటి అంశాలపై ప్రజలకు పూర్తి అవగాహన కలిగించాలన్నారు, పిల్లలు, పెద్దలు జ్వరాల బారిన పడకుండా దోమతెరలు వినియోగించుకోవాలని, నిత్యం జ్వరం వస్తుంటే రక్త పరీక్షలు చేయించుకోవాలని డెంగీ నిర్ధారణ అయితే వెంటనే డాక్టర్లు ను సంప్రదించాలన్న అవగాహన కల్పించని వైద్య ఆరోగ్య అధికారుల ను ఆదేశించారు. ఈ సందర్భంగా జాతీయ డెంగీ మాసోత్సవాలు బ్యానర్ జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి ఓబులు, ఆరోగ్య విస్తరణ అధికారి గిరిధర్ రెడ్డి, మలేరియా సబ్ యూనిట్ అధికారి మద్దయ్య సూపర్వైజర్లు నూరు భాష, శ్రీధర్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్అండ్బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా మోహన్ బాధ్యతల స్వీకరణ...



కామారెడ్డి, : కామారెడ్డి జిల్లాలో కొత్తగా నియమితులైన రోడ్లు మరియు భవనాల శాఖ (ఆర్అండ్బి) ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్గా పి.మోహన్ బాధ్యతలు సోమవారం నాడు స్వీకరించారు. ఈ మేరకు ఆయన, ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న కె.రవి శంకర్ నుంచి అధికారికంగా బాధ్యతలు స్వీకరించారని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా పి.మోహన్ మాట్లాడుతూ జిల్లా రోడ్ల అభివృద్ధికి పూర్తి స్థాయిలో కృషి చేస్తానని, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా శాఖ అధికారులు, సిబ్బంది మోహన్కు అభినందనలు తెలిపారు.

# నాణ్యత ప్రమాణాల మేర పారిశుద్ధ్య పనులు

**రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ**

**45 డివిజన్లోని పూడికతీత పనులను పరిశీలించిన మంత్రి**

**వర్షాకాలం దృష్ట్యా 6.7 కిలోమీటర్ల కాలువలు శరవేగంగా పూడిక తీత పనులు**

**గత ప్రభుత్వంలో మున్సిపల్ శాఖకు చెందిన 3వేల కోట్లు పక్కదారి పట్టించారని ఆగ్రహం వ్యక్తం చేసిన మంత్రి**



నెల్లూరు : నెల్లూరు 45 వ డివిజన్ పొగతోటలో కాలువ పూడికతీత పనులను రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పరిశీలించారు. నాణ్యత ప్రమాణాల మేర పారిశుద్ధ్య పనులను చేపట్టాలని సిబ్బందికి సూచించారు. మున్సిపల్ అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. మురికి ప్రదేశాల్లో, చెత్త పేరుకుపోయిన ప్రాంతాల్లో మంత్రి నారాయణ స్వయంగా నడిచి వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ మున్సిపాలిటీలోతాగునీరు, చెత్త తొలిగింపు, పూడికతీత పనులు ముఖ్యమైనవన్నారు. వాటికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రాష్ట్రంలో డ్రైన్స్ పనులన్నీ త్వరలో పూర్తి చేస్తామన్నారు. ప్రతీ ఇంటికీ స్వచ్ఛమైన మంచినీటిని అందిస్తామని చెప్పారు. అక్టోబర్, నవంబర్ నెలల్లో నెల్లూరులో వర్షాలు కురుస్తాయన్నారు. 6.7 కిలోమీటర్ల పరిధిలోని కలువలన్నింటిలో పూడికతీత పనులు ప్రారంభించామని తెలిపారు. పదిహేను రోజుల్లో పనులు పూర్తి అవుతాయన్నారు. గత ప్రభుత్వం ఖజానా ఖాళీ చేసి వెళ్ళిందని మండిపడ్డారు. పదిలక్షల కోట్లు అప్పు రాష్ట్రానికి మిగిల్చి వెళ్లారని దుయ్యబట్టారు. మున్సిపల్ శాఖకు చెందిన 3 వేల కోట్లను పక్కదారి పట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి అనుభవంతో పరిస్థితులు గాడిలో పడుతున్నాయన్నారు. వైఎస్సార్సీపీ ఆపేసిన అభివృద్ధి పనులన్నీ తిరిగి ప్రారంభిస్తున్నామని తెలిపారు. కొద్దిగా ఓపిక పడితే హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. అంతర్జాతీయ ప్రమాణాలతో పేద పిల్లలకోసం సిద్ధమైన వీఆర్ హై స్కూలు లో ఈరోజు నుంచి తరగతులు ప్రారంభిస్తున్నామన్నారు. అనంతరం నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని మంత్రి నారాయణ ముందస్తు చర్యలు చేపట్టారన్నారు. 40 కాలువల్లో పూడిక తీత పనులకు శ్రీకారం చుట్టామని తెలిపారు. రాజధాని నిర్మాణంలో బిజీగా ఉన్నా సిటీ నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతున్నారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ నందన్, మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ తాళ్ళపాక అనూరాధ, నగర పార్టీ అధ్యక్షులు మామిడాల మధు, డివిజన్ క్లస్టర్ అజయ్, కో క్లస్టర్ డాక్టర్ పోకల రవి, ప్రెసిడెంట్ సుజన్, కార్పొరేటర్లు, టీడీపీ ముఖ్యనేతలు, కార్పొరేషన్ అధికారులు పాల్గొన్నారు.

# పి జి ఆర్ ఎస్ కు 660 అర్జీలు



అనంతపురము, : పీజీఆర్ఎస్ లో ప్రజలు అందజేసిన సమస్యల అర్జీలను అత్యంత ప్రాధాన్యతగా, నాణ్యతగా అర్జీదారుల సంతృప్తి మేరకు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) నిర్వహించగా జిల్లాలోని వివిధ మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చి అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, డి ఆర్ ఓ.మాలోల, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, డిప్యూటీ కలెక్టర్లు తిప్పేనాయక్, మల్లికార్జున, ఆనంద్, జిల్లా వ్యవసాయ అధికారిణి ఉమామహేశ్వరమ్మ సమస్యల అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పీజీఆర్ఎస్ లో ప్రజలు అందజేసిన సమస్యల అర్జీలను అత్యంత ప్రాధాన్యతగా, నాణ్యతగా అర్జీదారుల సంతృప్తి మేరకు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు, పీజీ ఆర్ ఎస్ కి సంబంధించిన సీఎంఓ, డిప్యూటీ సీఎంఓ, ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ నుండి వచ్చిన అర్జీల పెండింగ్ అంశాలపై ముందుగా అన్ని శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించి బియాండ్ ఎస్ఎల్ఏ కి వెళ్లకుండా అర్జీలను సకాలంలో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, అర్జీదారుల సంతృప్త స్థాయి మేరకు పరిష్కరించాలని, పరిష్కారానికి అవకాశం లేని పక్షంలో అర్జీదారులకు స్పష్టమైన ఎండార్స్మెంట్ ద్వారా తెలపాలని, ఐవిఆర్ఎస్ ద్వారా అర్జీదారుల ఫీడ్బ్యాక్ ఎప్పటికప్పుడు ముఖ్యమంత్రి కార్యాలయం సమీక్షిస్తుందని, ప్రజల సంతృప్త స్థాయి మేరకు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.


**సచివాలయ సిబ్బందికి నిర్వహిస్తున్న కౌన్సిలింగ్ ప్రాంతంలో త్రాగు నీరు, మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని చేయాలి.**

సచివాలయ సిబ్బందికి సంబంధించి నిర్వహిస్తున్న కౌన్సిలింగ్ కేంద్ర ల వద్ద త్రాగునీరు, మెడికల్ క్యాంపు, మహిళలకు ఇబ్బందులు ఉంటే వసతులు కల్పించాలని, కౌన్సిలింగ్ నిర్వహణ లో ఇబ్బందులు ఉంటే జిల్లా కలెక్టర్ దృష్టి కి తీసుకురావాలని వారికి సపోర్ట్ గా గ్రీవెన్స్ కౌంటర్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టరేట్ నందు నిర్వహించే కౌన్సిలింగ్ కేంద్రాన్ని యం పి డి లు పర్యవేక్షించి ఎక్సెల్ షీట్ నందు పంపాలన్నారు. జిల్లా అధికారులు ప్రతి రోజు ఒక కోర్టు కేసు ను పరిష్కారం చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రాధాన్యతగా కంటెంప్ట్ కేసులకు హాజరు కావాలి. జులై మాసానికి సంబంధించి అందరూ ప్రత్యేక అధికారులు పెన్షన్ల పంపిణీ మరియు రేషన్ పంపిణీ పర్యవేక్షించాలని, తాసిల్దార్లు, సివిల్ సప్లై అధికారులు తదితర సంబంధిత అధికారులు పాల్గొనాలని సూచించారు. జూలై, ఆగస్ట్ నెలల్లో పదోన్నతులు పొందే, లేదా ఖాళీల భర్తీకి సంబంధించి పూర్తి ఫైల్స్ ను జిల్లా కలెక్టర్ సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి

**సమాజాభివృద్ధికి ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిది**

**అన్ని రంగాల కంటే అత్యుత్తమైనది ఉపాధ్యాయ రంగం**



బుక్కపట్నం : ప్రతి ఉద్యోగికి జీవితం లో పదవీ విరమణ తప్పనిసరి అని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. బుక్కపట్నం మండలం కృష్ణాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న జి సూర్యనారాయణ పదవీ విరమణ కార్యక్రమానికి సోమవారం మాజీ మంత్రి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జీవితంలో ప్రతి ఉద్యోగికి 60 ఏళ్ల తర్వాత పదవీ విరమణ తప్పనిసరి అన్నారు. అన్ని రంగాల కంటే అత్యుత్తమైన వృత్తి లో ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవ ప్రధానమైనదన్నారు. సమాజాభివృద్ధికి ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిదన్నారు. ప్రతి ఒక్కరు కష్టపడి పని చేస్తే రంగంలో నైనా రాణించవచ్చని పేర్కొన్నారు. పట్టుదల లక్ష్యం కృషి ఉంటే ఏదైనా సాధ్యమన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు మానవతా విలువలు పెంపొందించాలని కోరారు. నేటి సమాజంలో మనుషుల మధ్య ఉన్న ఆప్యాయతలు మమకారాలు పూర్తిగా తగ్గిపోయాయని వాటిని నిర్మూలనకు ఉపాధ్యాయులు తగిన పాత్ర పోషించాలని సూచించారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నీతి కథలు ,పురాతనమైన కథల్లో భాగవతం రామాయణం,భారతం , పెద్ద బాలశిక్ష వంటి వాటిలో ఉన్న నీతి కథల సారాంశాలను విద్యార్థులకు బోధించాలని తెలిపారు. విద్యార్థులలో విద్యా ప్రమాణాలు పెంచడమే కాకుండా వారి జీవిత నడవడిక ,ప్రవర్తన , మాట తీరులో చాల మంచి వ్యక్తులుగా తీర్చిదిద్దాలని కోరారు. ఈరోజు పదవి విరమణ పొందిన సూర్యనారాయణ జీవితం లో సుమారు 42 సంవత్సరాలు పాటు ఉపాధ్యాయ వృత్తిలో గడిపారని ఆయన విద్యార్థులకు చేసిన సేవ ఎనలేనిదని అన్నారు. సూర్యనారాయణ ఉపాధ్యాయ వృత్తిలో విజయం సాధించడానికి ముఖ్య కారణం ఆయన సతీమణి పద్మావతి కృషి తోనే సాధ్యమైందని అందుకు ఆ కుటుంబానికి ప్రత్యేక అభిందనలు తెలిపారు. సూర్యనారాయణ జీవితంలో ఎంతో ఆరోగ్యంగా కుటుంబ సభ్యులతో ఆనంద జీవితం గడపాలని కోరుకున్నట్లు మాజీ మంత్రి తెలిపారు. అనంతరం సూర్యనారాయణ ఆయన సతీమణి పద్మావతి వారి పిల్లలు మౌనిక అశ్విని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా ప్రత్యేక శాలువాతో సన్మానించారు. అనంతరం మారాల గ్రామంలో ఇటీవల మృతి చెందిన హరి ప్రసాద్ భార్య అరుణాదేవి కుటుంబాన్ని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పరామర్శించి కొంత ఆర్థిక సహాయం అందజేశారు. మారాల లో నారాయణప్ప కుమారుడు భాస్కర్ ఇటీవల మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని మాజీ మంత్రి డాక్టర్ రఘునాథ్ రెడ్డి పరామర్శించారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని వారికి ధైర్యం చెప్పి కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అదేవిధంగా టిడిపి సీనియర్ నాయకుడు చెన్నప్ప అనారోగ్యానికి గురై మంచంపై విశ్రాంతి తీసుకుంటున్న ఆ కుటుంబాన్ని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పరామర్శించి కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బుక్క పట్నం మండల కన్వీనర్ మల్లి రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు అప్ప స్వామి నాయుడు గంగాధర్ నారాయణస్వామి స్కూల్ కమిటీ చైర్మన్ రాధమ్మ, రిటైర్డ్ హెచ్ఎం లక్ష్మణ్ ఎంఈఓ గోపాల్ నాయక్ , లక్ష్మీనారాయణ ,హుస్సేన్ , తిప్పయ్య ,దోన తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు ప్రజలకు జవాబుదారిగా పని చేయాలి

### - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ...



కామారెడ్డి, :అధికారులు ప్రజలకు జవాబీదారుగా పని చేయాలి, ప్రజావాణిలో పెండింగ్ దరఖాస్తులపై శ్రద్ధ పెట్టాలి అని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పేర్కొన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజల నుంచి కలెక్టర్, అదనపు కలెక్టర్ విక్టర్, లోకల్ బాడీ కలెక్టర్ చందర్, డిఆర్డిఓ పి.సురేందర్, సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ దరఖాస్తులపై శ్రద్ధ పెట్టాలని, ప్రజావాణిలో మొత్తం 141 దరఖాస్తు వచ్చాయని, వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయా శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను కూలంకుషంగా పరిశీలించి, పెండింగ్ లో ఉంచకుండా, సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మహా న్యూస్ ఛానల్ పై దాడి చేసిన రాజకీయ గూండాలను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి

### - టిడబ్ల్యూజెఎఫ్ కామారెడ్డి ...

కామారెడ్డి,: తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో శనివారం నాడు మహా న్యూస్ ఛానల్ పై



దాడి చేసిన రాజకీయ ముసుగులో ఉన్న గూండాల నాయకులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కోరుతూ సోమవారం నాడు కామారెడ్డి జిల్లా కేంద్రంలోని టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు మునిసిపల్ కార్యాలయం ముందుగల అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు ప్రవీణ్ గౌడ్, కృష్ణమాచారి లు .. మాట్లాడుతూ దేశంలో చాలా రాష్ట్రాలలో ఏదో ఒకచోట ప్రతి రోజు జర్నలిస్టులపై దాడులు జరుగుతున్నాయని, జర్నలిస్టుల రక్షణకై ప్రత్యేక చట్టాలను రూపొందించి అమలు చేయాలన్నారు. జర్నలిస్టులపై దాడి చేసిన వారు రాజకీయ నాయకులైనా ?. మరి ఇంకెవరైనా ?. ఉపేక్షించక వారిని గుర్తించి అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. కేంద్ర ప్రభుత్వ%శీ% పార్లమెంటులో చర్చించి ప్రత్యేక చట్టాలను రూపొందించాలని, ఇలాంటి ఘటనలు రాష్ట్రంలో గాని దేశంలో గాని పునరావృతం కాకుండా ప్రభుత్వాలు కృషి చేయాలని, లేనిచో టిడబ్ల్యూజెఎఫ్ జర్నలిస్టుల యూనియన్ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ గౌడ్, కార్యదర్శి కరుణాకర్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు కృష్ణ చారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కృష్ణమూర్తి, మోహన్, ఉపాధ్యక్షులు జమాల్పూర్ లక్ష్మణ్, ఎలక్ట్రానిక్ మీడియా కన్వీనర్ దశరథ్, బంగారి, శివకుమార్, శ్రీకాంత్, భాస్కర్, సాయిరాం, తదితరులు పాల్గొన్నారు.

# బాధితుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

## -విజయనగరం డీఎస్పీ ఎం.శ్రీనివాసరావు







విజయనగరం జిల్లా : పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రెసల్ సిస్టం) కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఆదేశాలతో విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు జూన్ 30, సోమవారం నాడు నిర్వహించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను శ్రద్ధగా విని, సంబంధిత పోలీసు అధికారులతో ఫోనులో మాట్లాడి, ఫిర్యాదుదారుల సమస్యలను సంబంధిత అధికారులకు వివరించారు. ఫిర్యాదుదారుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించాలని, ఫిర్యాదుల పరిష్కారానికి చట్ట పరిధిలో చర్యలు చేపట్టి, ఫిర్యాదుదారులకు న్యాయం చేయాలని అధికారులను డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు ఆదేశించారు. పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రసల్ కార్యక్రమంలో భాగంగా విజయనగరం డిఎస్పీ 34 ఫిర్యాదులను స్వీకరించారు. స్వీకరించిన ఫిర్యాదుల్లో భూతగాదాలకు సంబంధించినవి 12, కుటుంబ కలహాలకు సంబంధించినవి 3, మోసాలకు పాల్పడినట్లు 4, ఇతర అంశాలకు సంబంధించినవి 15 ఫిర్యాదులు ఉన్నాయన్నారు. సంబంధిత అధికారులు ఫిర్యాదు అంశాలను పరిశీలించి, విచారణ చేయాలని, ఫిర్యాదు అంశాలు వాస్తవమైనట్లయితే చట్ట పరిధిలో చర్యలు చేపట్టాలని సంబంధిత పోలీసు అధికారులను డిఎస్పీ ఆదేశించారు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, విచారణ చేపట్టి, 7దినాల్లో ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదులపై తీసుకున్న చర్యల వివరాలను నివేదిక రూపంలో జిల్లా పోలీసు కార్యాలయానికి పంపాలని సంబంధిత పోలీసు అధికారులను విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, డిసిఆర్బి సిఐ బి.సుధాకర్, ఎస్.రాజేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## 3 సంవత్సరాలు లోపు పిల్లలకు గుర్తింపు తప్పనిసరి

(విజయనగరం : సెంట్రల్ గవర్నమెంట్ వారి ఆదేశాలు మేరకు అంగన్వాడి సెంటర్లో నమోదైన గర్భిణీ స్త్రీలు మరియు బాలింతలతో పాటుగా 7 నెల ల నుండి 3 సంవత్సరాలు లోపు పిల్లల కు పోషన్ ట్రాకర్ అప్లికేషన్ లో ఫేషియల్ రికగ్నైజేషన్ సిస్టం అనేది తప్పనిసరి అని తెలుపుతూ ఆదేశాలు జారీ చేయడం జరిగిందని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ విమల రాణి ఒక ప్రకటనలో తెలిపారు. విజయనగరం జిల్లా లో ఉన్న 49445 మండి లబ్దిదారులు కు గాను యిప్పటి వరకు, 46610 మంది లబ్దిదారులు కు (94.27% లబ్దిదారులుకు) ఫేస్ కేప్చర్ ను పూర్తి చేయడం జరిగింది, మిగిలిన లబ్ధిదారుల కు పేస్ కేపచర్ పూర్తి చేయవలిసి ఉంది. ఫేషియల్ రికగ్నైజేషన్ సిస్టం అమలు పరచడానికి గల ముఖ్య ఉద్దేశం "అంగన్వాడీ సెంటర్ లో నమోదు అయిన డూబ్లికేట్ బెనిఫిసిరీస్ ను రిమూవ్ చేయడం, అంగన్వాడీ సెంటర్ నుండి పొందే సర్వీసు లు లో ఎటువంటి లోటుపాటు లు లేకుండా, నేరుగా బెనిఫిసిరి యొక్క మొబైల్ నెంబర్ కు మెసేజ్ వెళ్తూ, తాను పొందిన న్యూట్రిషన్ ఫుడ్ వివరాలు ను తెలుపుతూ బెనిఫిసిరి స్వయంగా నిర్ధారించుకోవచ్చు. అంగన్వాడీ సెంటర్ లో నమోదైన బెనిఫిసిరీస్ కు జూలై ఒకటి నుండి టి హేచ్ డిస్ట్రిబ్యూషన్ అనేది కేవలం ఫేషియల్ రికైగనేషన్ సిస్టమ్ ద్వారానే జరుగుతుందని టి విమల రాణి జిల్లామహిళా మరియు శిశు అభివృద్ధి సాధికారికా ధికారిణి తెలియజేశారు.

## ఘనంగా పదవీ విరమణ సన్మాన కార్యక్రమం



విజయనగరం : సమాచార పౌర సంబంధాల శాఖ, డి ఐ పి ఆర్ ఒ కార్యాలయంలో ఆడియో విజువల్ సూపర్వైజర్ గా పనిచేస్తూ ఈ రోజు పదవీవిరమణ చేసిన డి. సత్యనారాయణరావు కు ఘనంగా వీడ్కోలు పలికారు. సోమవారం ఒక ప్రైవేట్ హోటల్ లో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో జిల్లా యంత్రాంగం తరుపున జిల్లా రెవిన్యూ అధికారి శ్రీనివాసమూర్తి హాజరై శాలువ, జ్ఞాపిక తో సత్కరించి, అభినందనలు తెలిపారు. 35 సంవత్సరాల సుదీర్ఘ ఉద్యోగకాలంలో సత్యనారాయణరావు విశేష సేవలు అందించారన్నారు. ప్రభుత్వ కార్యక్రమాల ప్రచార విధులలోనూ, ముఖ్యుల కార్యక్రమాల నిర్వహణలోనూ, మీడియా సంబంధాలలోనూ ఆయన ఘనమైన సేవలు అందించారని తెలిపారు.



విశ్రాంత సహాయ సంచాలకులు టి. అప్పారావు, పార్వతీపురం సహాయ సంచాలకులు ఎల్. రమేష్, ఇంచార్జి డి ఐ పి ఆర్ ఒ ఎం. మల్లేశ్వరరావు, డివిజనల్ పి ఆర్ ఒ జానకమ్మ, సీనియర్ జర్నలిస్ట్ లు ఎలిశెట్టి సురేష్, గూరాడ శ్రీనువాసు అతిధులుగా హాజరై సత్యనారాయణ రావు సేవలను కొనియాడారు. ఇతర సిబ్బంది వారితో పనిచేసిన అనుభవాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలకు చెందిన సమాచార పౌర సంబంధాల శాఖ సిబ్బంది, పత్రికా విలేఖరులు, పదవి విరమణ చేసిన అధికారులు, సిబ్బంది, కుటుంబ సభ్యులు హాజరై సత్యనారాయణరావు దంపతులకు అభినందనలు తెలిపారు.

## జూలై 4న జిల్లా ప్రజా పరిషత్

## సాధారణ సర్వ సభ్య సమావేశము

విజయనగరం, : జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వ సభ్య సమావేశము జూలై 4వ తేదీన జిల్లా ప్రజా పరిషత్ సమావేశ భవనములో ఉదయం 11గంటలకు లకు నిర్వహించబడునని జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి బి.వి.సత్యనారాయణ తెలిపారు.

## పిజిఆర్ఎస్ కు 172 వినతులు






విజయనగరం,: ప్రజా వినతుల పరిష్కార వేదికకు వచ్చే వినతులను లాగిన్ లో అధికారులు ఎప్పటికప్పుడు చూడాలని, ఇంకనూ చూడవలసిన కాలం లో ఎప్పుడు చూసినా సున్నా కనపడాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్. అంబేద్కర్ తెలిపారు. సోమవారం పిజిఆర్ఎస్ లో కలెక్టర్ ప్రజల నుండి వినతుల స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ ప్రతి రోజు లాగిన్ అయి అధికారులు వినతులను చూడాలని, అలాగే రీ ఓపెన్ కేసులు కూడా పూర్తిగా విచారణ జరిపి ముగించాలని తెలిపారు. ఆడిట్ లో కూడా పెండింగ్ లేకుండా చూడాలని , గడువు లోపలే వినతులకు సమాధానాలు పంపాలని ఆదేశించారు. సోమవారం పిజిఆర్ఎస్ కు 172 వినతులు అందాయి. కలెక్టర్ తో పాటు సంయుక్త కలెక్టర్ సేతు మాధవన్, డి.ఆర్.ఓ శ్రీనివాస మూర్తి, విజయనగరం ఆర్.డి.ఓ సవరమ్మ, డిప్యూటీ కలెక్టర్ మురళీ, ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. మొత్తం 172 అర్జీలు అందగా, భూ సమస్యలకు సంభందించి రెవిన్యూ శాఖకు అత్యధికంగా 69 వినతులు అందాయి. పంచాయతీశాఖ కు 9 , పింఛన్లు మంజూరు చేయాలని తదితర అంశాలపై డిఆర్డిఏకు 15 వినతులు అందాయి. మున్సిపాలిటీకి 12 , విద్యా శాఖకు 21 , హౌసింగ్ కు 3 అందగా , వైద్య శాఖకు 04 , విద్యుత్ శాఖకు 8 అందగా మిగిలినవి ఇతర శాఖలకు చెందినవి.

# వ్యవసాయాన్ని లాభసాటి చేస్తాం

### రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్

### బాధ్యతలు స్వీకరించిన ఏఎంసి పాలకవర్గం





గజపతినగరం (విజయనగరం),: వ్యవసాయాన్ని అభివృద్ధి బాట పట్టించి లాభసాటి చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని, రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. గజపతినగరం వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారం స్థానిక మార్కెట్ యార్డులో సోమవారం ఘనంగా జరిగింది. ఛైర్మన్‌గా పివివి గోపాలరాజు, వైస్ ఛైర్మన్‌గా కోరాడ కృష్ణ, ఇతర పాలకవర్గ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ, బాధ్యతలను స్వీకరించిన నూతన పాలకవర్గాన్ని అభినందించారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. ధాన్యం డబ్బులు కేవలం రెండు మూడు గంటల్లోనే ఇచ్చిన ఘనత తమ ప్రభుత్వానికి దక్కిందన్నారు. గత ప్రభుత్వం పెట్టిన ధాన్యం బకాయిలను సైతం తాము చెల్లించామని చెప్పారు. పంటలకు గిట్టుబాటు ధరను అందిస్తున్నామన్నారు. సుమారు 20 ఎకరాల్లో విస్తరించి ఉన్న గజపతినగరం మార్కెట్ యార్డును అభివృద్ధి చేసి, రైతులకు ప్రయోజనం చేకూర్చేలా తీర్చిదిద్దాలని, రైతుకు వెన్నుముకగా నిలబడాలని కోరారు. మాజీ కేంద్రమంత్రి, మాన్సాస్ ఛైర్మన్ పూసపాటి అశోక్‌గజపతిరాజు మాట్లాడుతూ, ప్రజాప్రతినిధులు, అధికారులు పరస్పరం సమన్వయంతో పనిచేసినప్పుడే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. రాజ్యాంగాన్ని, చట్టాన్ని గౌరవిస్తూ విధులను నిర్వహించాలని సూచించారు. చేసిన ప్రమాణాలను నిరంతరం స్మరణలో ఉంచుకోవాలని కోరారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పనిచేయాలని సూచించారు.ఎఎంసి ఛైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేసిన పివివి గోపాలరాజు మాట్లాడుతూ, జిల్లాలోనే మంచి మార్కెట్ కమిటీగా పేరు తెచ్చుకొనేందుకు కృషి చేస్తానని చెప్పారు. అందుబాటులో ఉన్న నిధులను సద్వినియోగం చేసుకొని, రైతుల బాగుకోసం ప్రయత్నం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట ఎంఎల్ఏ కోళ్ల లలితకుమారి, మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు బి.రవికిరణ్, మాజీ మంత్రి పడాల అరుణ, వైస్ ఛైర్మన్ కోరాడ కృష్ణకూటమి నాయకులు కొండపల్లి కొండలరావు, మక్కువ శ్రీధర్, కర్రోతు నర్సింగరావు, మర్రాపు సురేష్, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# సచివాలయ సిబ్బంది బదిలీలలో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

### జన్ 2047 ప్రణాళిక పై ఈ నెల 3 న

### ఇంచార్జ్ మంత్రి ఆధ్వర్యం లో సమీక్ష...

### జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్




విజయనగరం, : సచివాలయాల సిబ్బంది బదిలీలు పారదర్శకంగా జరగాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ నిబంధనలను అతిక్రమించరాదని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ అధికారులకు ఆదేశించారు. సోమవారం పిజిఆర్ఎస్ అనంతరం అయన మాట్లాడుతూ నిబంధనల ప్రకారంగా బదిలీలను చేపట్టి నోటీసు బోర్డు నందు డిస్ప్లే చేయాలనీ సూచించారు. అలాగే అభ్యంతరాలను స్వీకరించి వాటిని కూడా పరిశీలించాలని తెలిపారు. ఎటువంటి అక్రమాలు జరిగినా చర్యలు తప్పవని అన్నారు. ఈ నెల 3 న జిల్లా ఇంచార్జ్ మంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యం లో విజన్ 2047 ప్రణాళిక పై సమీక్షా సమావేశం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. మంత్రివర్యుల సమీక్ష కోసం జిల్లా స్థాయి ప్రణాళిక ప్రాథమిక, సేవా రంగం, పారిశ్రామిక రంగాల పై సి.పి.ఓ నోటు తయారు చేయాలనీ, అదే విధంగా నియోజకవర్గాల ఇంచార్జ్ లు నియోజకవర్గం స్థాయి ప్రణాళికలను రూపొందించి ఒక రోజు ముందే అందించాలని , నోట్సు సమీక్షకు తీసుకురావాలని తెలిపారు. ఈ నెల 3 న జరిగే జిల్లా స్థాయి విజిలెన్సు అండ్ మానిటరింగ్ కమిటీ రెండవ త్రై మాసిక సమావేశం ఉదయం 11 గంటలకు కలెక్టరేట్ లో జరుగుతుందని, ఈ సమావేశానికి కూడా జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు హాజరవుతారని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు పాఠశాలలను తనిఖీ చేసిన ఆర్.డి.ఓ , డి.ఈ.ఓ: 25 శాతం సీట్లను కేటాయించడానికి అంగీకరించిన యాజమాన్యాలు సోమవారం పి.జి.ఆర్.ఎస్ లో ప్రైవేటు పాఠశాలల్లో ఉచితంగా ఇవ్వవలసిన 25 శాతం సీట్లను కొన్ని పాఠశాలలు కేటాయించడం లేదని ఫిర్యాదు అందిన నేపథ్యం లో జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ ఆర్.డి.ఓ , జిల్లా విద్య శాఖాధికారి వెంటనే ఆయా పాఠశాలలను తనిఖీ చేసి సీట్లను కేటాయించని పాఠశాలలను సీజ్ చేయాలనీ ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు అర్.డి.ఓ సవరమ్మ, డి.ఈ.ఓ మాణిక్యం నాయుడు వెంటనే డిల్లి పబ్లిక్ స్కూల్, బీసెంట్ స్కూల్, సన్ స్కూల్ ను తనిఖీ చేసి మానేజ్మెంట్లతో మాట్లాడి 25 శాతం సీట్లను వెంటనే పబ్లిక్ కు ఉచితంగా కేటాయించాలని, లేని యెడల సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. అయితే ఆయా మానేజ్మెంట్లు 25 శాతం సీట్లను కేటాయించడానికి అంగీకరించాయని డి.ఈ.ఓ తెలిపారు.



# విద్యాదానం..మహాదానం

### రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్

### ప్రాథమిక పాఠశాల భవనాన్ని ప్రారంభించిన మంత్రి








గజపతినగరం (విజయనగరం), : విద్యాదానం మహాదానమని రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. గజపతినగరం మండలం కెంగువ గ్రామంలో సుమారు రూ.55లక్షల వ్యయంతో నిర్మించిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనాన్ని మంత్రి శ్రీనివాస్ సోమవారం ప్రారంభించారు. ఈ భవన నిర్మాణానికి ఆర్థిక సహకారం అందించిన ప్రముఖ వ్యాపారవేత్త కేశవ్‌కుమార్, రౌండ్‌టేబుల్ ఇండియా విఆర్‌టి 77 సంస్థను, కృషి చేసిన వేద యువజన సంఘాన్ని, గ్రామస్తులను మంత్రి అభినందించారు. గ్రామస్తుల సుదీర్ఘ కలను నెరవేరుస్తూ, భవన నిర్మాణాన్ని ప్రారంభించడానికి వచ్చిన మంత్రి శ్రీనివాస్‌ను కెంగువ గ్రామస్తులు మేళతాళాలు, మంగళవాద్యాలతో ఘనంగా స్వాగతించారు. రెండు అంతస్తుల్లో ఆరుగదులతో నిర్మించిన ఈ భవనాన్ని ప్రారంభించిన అనంతరం మంత్రి మాట్లాడారు. అత్యంత దయనీయ స్థితిలో ఉన్న ఈ పాఠశాల భవనం స్థానంలో సామాజిక స్ఫూర్తి నింపిన సంస్థలు, వ్యక్తుల సహకారంతో మూడు నెలల్లోనే కొత్త భవనాన్ని నిర్మించామని చెప్పారు. పాఠశాల భవన నిర్మాణానికి సహకరించిన వారి కీర్తి పదికాలాలపాటు నిలిచిఉంటుందని అభినందించారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానానికి చేరుకున్నప్పుడే, వారి సహాయానికి అసలైన విలువ వస్తుందని సూచించారు. జిల్లాలో మంచి పాఠశాలగా పేరు తెచ్చుకోవాలని కోరారు. త్వరలో పాఠశాలకు ప్రహరీగోడను నిర్మిస్తామని చెప్పారు. పాఠశాలలో పిల్లలు ఆడుకోవడానికి అవసరమయ్యే క్రీడా సామగ్రి కొనుగోలుకు వ్యక్తిగతంగా రూ.50వేల ఆర్థిక సహాయాన్ని మంత్రి ప్రకటించారు. పాఠశాలలో గ్రంథాలయం ఏర్పాటుకు రూ.10లక్షలు విరాళం అందించడానికి ముందుకు వచ్చిన అచ్చెంనాయుడును, వ్యాపారవేత్తలు కేశవ్ కుమార్, కుప్పిలి శ్రీను, రౌండ్‌టేబుల్ ఇండియా ఛైర్మన్ దుష్యంత్, ప్రతినిధులు ఆనంద్‌కాల్, మక్సూద్, సరస్వతి విగ్రహం ఏర్పాటుకు ముందుకు వచ్చిన సుంకరి పాపినాయుడు, కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటుకు ముందుకు వచ్చిన విఆర్‌టి 77 సంస్థను, వేద యువజన సంఘం ప్రతినిధులను, మంత్రి సత్కరించారు. గ్రామస్తులు రూ.లక్షా,50వేల విలువైన చెక్కును అందజేశారు. కార్యక్రమంలో ఉప విద్యాశాఖాధికారి మోహనరావు, ఎంఈఓలు ఎస్.విమలమ్మ, బి.సాయి చక్రధర్, పాఠశాల విద్యాకమిటీ ఛైర్మన్ రాపాక తవిటినాయుడు, టిడిపి నాయకులు మక్కువ శ్రీధర్, మజ్జి గోవింద్, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# గిరి వెలుగు అవినీతిపై చర్యలెందుకు తీసుకోరు...?

### దర్యాప్తులో దాగుడుమూతలు ఎందుకు...!!

### వన్ దన్ వికాస కేంద్రాలు, ధాన్యం కొనుగోలు కమిషన్ నిధులు

### దుర్వినియోగం మాటేమిటి...?


### చింతపండు కేక్ తయారీ యంత్రాలు ఎక్కడ...?

### త్రీఫేజ్ లేకుండా కొనుగోలు చేసిన యంత్రాల పరిస్థితి ఏంటి...?

### ఎందరు ఫిర్యాదులు చేసినా ఎందుకు పట్టించుకోరు...?

### అవినీతికి కారణమైన అధికారిపై చర్యలు

### తీసుకోవాలని కోరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



(పార్వతీపురం : పార్వతీపురం ఐటీడీఏ పరిధిలో గల గిరి వెలుగులో ఆరోపణలు వినిపిస్తున్న అవినీతిపై చర్యలు ఎందుకు తీసుకోరని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ ఓ బి సి జిల్లా చైర్మన్ వంగల దాలినాయుడు, తీళ్ళ గౌరీ శంకరరావు, జిల్లా నాయకులు పాలక్ రంజిత్ కుమార్ తదితరులు పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ఎస్ శోభికతో ఐటీడీఏ గిరి వెలుగులో వచ్చిన అవినీతి ఆరోపణలపై చర్చించారు. ఈ సందర్భంగా వారు బాధ్యులైన అధికారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వన్ ధన్ వికాస కేంద్రాల నిధులు, ధాన్యం కొనుగోలు కమిషన్ నిధులు దుర్వినియోగంపై అప్పట్లో గిరి వెలుగు ఏపీ డి పై వచ్చిన ఆరోపణలపై పలువురు ఫిర్యాదులు చేసిన ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. గిరి వెలుగు /వెలుగు ఏపీ డి, పి డి గా పనిచేసిన అధికారిపై పలు ప్రజా సంఘాల నాయకులు చేసిన ఫిర్యాదులు, పత్రికల్లో వచ్చిన కథనాలపై ఎందుకు చర్యలు తీసుకోలేదన్నారు. 8 చింతపండు కేక్ తయారీ యంత్రాలు ఎక్కడ ఎప్పుడు అమర్చారని ప్రశ్నించారు. ప్రస్తుతం వాటి పరిస్థితి పై విచారణ జరిపించాలన్నారు. వీడి వీకేల ద్వారా అటవీ వ్యవసాయ ఉత్పత్తులు కొనుగోలు కొరకు 11 వీడీవీకేలకు గాను ఫిబ్రవరి 2022లో ఇచ్చిన సుమారు రూ. 19 లక్షలు, మండల సమాఖ్యల ద్వారా తీసుకున్న అడ్వాన్సులతో వ్యాపారం వాటి లాభాలపై దర్యాప్తు చేయాలన్నారు. డిపిఆర్లు లేకుండా ఎటువంటి ఫీల్డ్ అరేంజ్మెంట్స్ లేకుండా త్రీ ఫేస్ కరెంటుతో నడిచే రెండు పసుపు తయారీ యంత్రాలు, రెండు పప్పులు, చిరుధాన్యాలు తయారీ యంత్రాలను కొనుగోలు చేసి వృథాగా డీఆర్డీఏ కార్యాలయం వద్ద గత మూడేళ్లుగా పడేసిన అధికారులపై ఎందుకు చర్యలు తీసుకోవాలని ప్రశ్నించారు. అందులో ఒక యంత్రం కురుపాంలో నిరుపయోగంగా ఉన్న పరిస్థితిపై దర్యాప్తు చేయాలన్నారు. ముందస్తు ఏర్పాట్లు చేయకుండా హడావిడిగా ఆ యంత్రాలు కొనుగోలులో మర్మమేంటని ప్రశ్నించారు. గత మూడేళ్లుగా లక్షలాది రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన అధికారిపై చర్యలు ఎందుకు తీసుకోరన్నారు. కొండ చీపురులు కటింగ్ మిషన్లు కొనుగోలు వలన వనగూరిన ప్రయోజనమేంటో దర్యాప్తు చేయాలన్నారు. అగరబత్తీల తయారీ శిక్షణలో జరిగిన ఆరోపణలపై దర్యాప్తు చేయాలన్నారు. వీడి వీకలా నిధుల మళ్లింపు పై దర్యాప్తు చేయాలన్నారు. ఎఫ్ పి ఓ నిధులనుండి వీడియో కొరకు అడ్వాన్స్ రూపంలో నిబంధనలకు విరుద్ధంగా తీసుకున్న నిధులపై దర్యాప్తు చేయాలన్నారు. అలాగే పాడేరు నుండి తెప్పించిన పసుపు పై దర్యాప్తు చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు కమిషన్ నిధులలో అక్రమాలు జరిగినట్లు వచ్చిన ఆరోపణలపై చర్యలు తీసుకోవాలన్నారు. ఉన్నతి మరియు పీఎం అజయ్ లోన్లు రికవరీ పై సమగ్ర విచారణ జరిపించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. మనసేవ కేంద్రాలకు సంబంధించి లాప్టాప్లు కుటుంబాలకు వాడుకున్నారన్న ఆరోపణలు ఎదుర్కొన్న అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. విడివికేల ద్వారా కొన్న యంత్రాలు పనితీరు పరిశీలించుకున్నానే చెల్లింపులు చేయడంలో ఆంతర్యమేమని ప్రశ్నించారు. సంబంధిత అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారిపై ఎంతమంది ఎన్ని ఫిర్యాదులు చేసినా చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. దర్యాప్తు చేస్తున్నామంటున్నారే తప్ప చర్యలు కనిపించడం లేదన్నారు. తక్షణమే గిరి వెలుగు అవినీతిపై దర్యాప్తు జరిపి బాధ్యులపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

## నేడు లక్ష చామంతులతో జగన్నాధునికి పూలంగిసేవలి



విజయనగరం : రథ యాత్ర లో భాగంగా నేడు,మంగళవారం జగన్నాధ బలభద్ర సుభద్ర లకు లక్ష చామంతి పూలతో అఖండ పూలంగిసేవ నిర్వహించబోతున్నట్లు మందిరం పర్యవేక్షకుడు బొడ్డు వెంకటేశ్వర ప్రసాద్ (బొడ్డు పండు) తెలిపారు. ఆదివారం హుకుంపేట గుండిచా మందిరం వద్ద విలేఖర్లతో మాట్లాడుతూ రథ యాత్ర మహొత్సవంలలో భాగంగా 5వరోజు మంగళవారం వివిధ కార్యక్రమంలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. లక్ష చామంతి పువ్వులతో అఖండ పూలంగి సేవ, భగవద్గీత 18అధ్యాయముల పారాయణం, విష్ణు సహస్రనామాలు, సుందరకాండ పారాయణం జరుగుతుందన్నారు. సాయంత్రం 4గంటలకు తిరువీధి ఉత్సవం, శీలవిరుపు ఉత్సవం నిర్వహిస్తామని బొడ్డు పండు తెలిపారు. ఈ సందర్భంగా పూలంగి సేవ కరపత్రంలు విడుదల చేశారు. భక్తులకోసం రథ యాత్ర తొమ్మిది రోజులు వివిధ సాంస్కృతిక కార్యక్రమంలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. జూలై 5 శనివారం మారు రధాయాత్ర సందర్భంగా మధ్యాహ్నం 12 గంటలకు శ్రీ స్వామి వారిని మేళ తాళాలతో అంగరంగ వైభవంగా గుండిచా మందిరం నుండి శ్రీ మన్నార్ రాజగోపాలస్వామి వారి దేవాలయం వరకు ఊరేగింపు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మందిరం ప్రధాన అర్చకులు ఫణిహారం మణిబాబు, చక్రవర్తి ఆచార్యులు, బొడ్డు పద్మజ, నారాయణం లక్ష్మణరావు, గుడూరు సురేష్, కట్టమూరి రత్నారావు, బొడ్డు కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## జిందాల్ బాధితులకోసం
## ప్రత్యేక అధికారిని నియమించండి..భీశెట్టి

బిజిల్లా కలెక్టర్ అంబేద్కర్ ని కోరిన లోక్ సత్తాపార్టీ నేతలు



విజయనగరం : జిందాల్ అల్యూమిన కర్మాగారం (రిఫయినరీ) కోసం2008,2009 లో జరిగిన భూ సేకరణ లో అనేక అవకతవకలు జరిగాయని ఇందులో రెవెన్యూశాఖ అధికారులు, జిందాల్ యజమానుల పాత్ర కీలకంగా ఉందని వాటిని సరిదిద్ద టానికి జిల్లా కలెక్టర్ వెంటనే ఒక ప్రత్యేక అధికారిని నియమించి భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చెయ్యాలని లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ ని కోరారు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జరిగిన గ్రీవెన్స్ డే సందర్భంగా ఎస్.కోట నియోజకవర్గ పార్టీ అధ్యక్షుడు కాండ్రేగుల ప్రసాద్ ఆధ్వర్యంలో బాధిత రైతుల తో కలసి కలెక్టర్ కి వివరాలు అందచేశారు రైతులకు పరిహారం చెల్లించే టప్పుడు బినామీలకు డబ్బులు ఇచ్చేసారని,పట్టా హక్కుల తో పాటుగా సాగులో భూమి పై ఉన్నవారిని పిఓటీ లో చేర్చారని,ఇప్పటికీ పేమెంట్ పెండింగులో ఉన్న వారి లిస్టు స్పష్టత లేదని,సర్వే నెంబర్లు ఇద్దరికి వేసి ఇద్దరికీ పేమెంట్ ఇవ్వకుండా నేటికీ జిందాల్ కార్యాలయం,రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిప్పుతున్నారని,భూ సేకరణ సమయంలో ఇచ్చిన హామీలను అమలు చెయ్యలేదనే అపవాదు రైతుల్లో ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు,మరణించిన కోన సీతమ్మ కుటుంబానికి నేటికీ న్యాయం జరగలేదని,అనంతగిరి మండలం కి చెందిన కొదల మదన మేరీ భూమిని తీసుకున్న జిందాల్ యజమానులు నేటికీ డబ్బులు చెల్లించలేదని చాలా మంది రైతులకు ఆర్.కార్డులు ఇవ్వలేదని తెలిపారు, జిల్లా కలెక్టర్ అంబెద్కర్ మాట్లాడుతూ తమ దృష్టికి వచ్చిన ప్రతి ఫిర్యాదు పై జిల్లా స్థాయి అధికారితో విచారణ చేయించి రైతులకు తగిన న్యాయం చేయిస్తామని తెలిపారు, రైతులు నష్టపోతే ప్రభుత్వం చూస్తూ కూర్చోదని రైతులకు భరోసా ఇచ్చారు.

## అవయవ దాతల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా శివాజీ



విజయనగరం : అఖిలభారత అవయవదాతల సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా షిణగం శివాజీని నియమించినట్లు అఖిలభారత అవయవదాతల సంఘం వ్యవస్థాపకురాలు, సావిత్రిబాయి పూలే ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్(స్పెక్ట్) చైర్మన్ డాక్టర్ గూడూరు సీతామహాలక్ష్మి తెలిపారు. ఈ మేరకు నియామక ఉత్తర్వులను శివాజీకి ఈనెల 29న సింహాచలం గోశాల వద్ద జరిగిన ఒక కార్యక్రమంలో అందజేశారు. ఈ సందర్భంగా సీతా మహాలక్ష్మి మాట్లాడుతూ విజయనగరం జిల్లాకు చెందిన శివాజీ జనవిజ్ఞాన వేదిక ద్వారా సైన్స్ ప్రచార ఉద్యమం మరియు అవయవ దానంపై అవగాహన కల్పిస్తున్న ఆయనకు ఈ బాధ్యతలు అప్పగించడం జరిగిందని పేర్కొన్నారు. శివాజీ మాట్లాడుతూ అఖిలభారత అవయవదాతల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా తనకి అప్పగించిన బాధ్యతలను అంకితభావంతో నెరవేరుస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎస్.వి రమణ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వినోద్ బాలు పాల్గొన్నారు.

## జులై మూడో వారంలో ఈసెట్ కౌన్సిలింగ్




(విజయనగరం, : సోమవారం పార్టీ కార్యాలయం అశోక్ బంగ్లాలో టి ఎన్ ఎస్ ఎఫ్ నాయకులు పత్రికా సమావేశం నిర్వహించారు. ఈసెట్ కౌన్సెలింగ్ జాప్యం చేశారన్న జగన్ ఆరోపణలను ఖండిస్తూ, జులై మూడో వారంలోపు ఈసెట్ కౌన్సెలింగ్ పూర్తిచేస్తామని తెలియజేసారు, విద్యావ్యవస్థను గాడిన పెడుతున్నందుకు జగన్ కడుపుమంటతో ఇటువంటి అసత్య ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.

## ఏపీ హెూటల్స్ అసోసియేషన్
## రాష్ట్ర అధ్యక్షునిగా శ్రీనివాసరావు



విజయనగరం: : ఆంధ్రప్రదేశ్ హెూటల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షునిగా విజయనగరానికి చెందిన జి శ్రీనివాసరావు( మారుతి శ్రీనివాస్) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శ్రీకాకుళం లోని ఎస్ వి డి హెూటల్లో జరిగిన ఉత్తరాంధ్ర జోనల్ సమావేశంలో రాష్ట్ర అధ్యక్ష పదవికి ఎన్నిక నిర్వహించారు. రొటేషన్ విధానంలో ఈసారి రాష్ట్ర అధ్యక్ష పదవి పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి, విశాఖపట్నం, శ్రీకాకుళం,విజయనగరం జిల్లాలకు కేటాయించారు. వీరిలో అన్ని జిల్లాల అసోసియేషన్ అధ్యక్షుల ప్రతినిధులు విజయనగరం జిల్లా హెూటల్ అసోసియేషన్ అధ్యక్షుడు జి. శ్రీనివాసరావును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షునిగా తనకు అవకాశం కల్పించినందుకు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే రాష్ట్రంలో హెూటల్స్ రంగంలో ఉన్న ఇబ్బందులపై ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని, తగిన పరిష్కారం తీసుకువస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐదు జిల్లాలకు చెందిన ప్రతినిధులు,రాష్ట్రస్థాయి అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## కూటమి పాలనలో పెద్దలకి పరమాన్నం, పేదలకి గంజి నీళ్ళు
# అన్నచందంగా కార్పొరేట్లకి కారుచౌకగా భూములు.

వాతావరణ కాలుష్యం లేకుండా, ప్రజలకి ఉపాధికల్పించే పరిశ్రమలకి సిపిఐ వ్యతిరేకం కాదు.

సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి కామేశ్వరరావు.




విజయనగరం, : కాంగ్రెస్, తెలుగుదేశం, వైసిపి నేటీ కూటమి ప్రభుత్వాలు గత 20 ఏళ్ళుగా కాగినిజెంట్, టీసీఎస్, జిందాల్ లాంటి కంపెనీలకి కారుచౌకగా భూములను కట్టబెడుతున్నారని భారత కమ్యూనిస్టు పార్టీ ( సిపిఐ ) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి కామేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఉదయం సిపిఐ జిల్లా కార్యాలయం డి.ఎన్.ఆర్ అమర్ భవన్ లో మీడియాకి ప్రకటన విడుదల చేసిన సందర్భంగా కామేశ్వరరావు మాట్లాడుతూ కోనేటి రంగారావు భూకమిటీ సిఫార్సులను అనుసరించి నాటి నుంచి నేటి వరకు ఎక్కడా ఎకరా భూమి కూడా పేద రైతులకి, పేదలకి 3 సెంట్లు ఇంటి స్థలం ఇచ్చిన దాఖలాలు లేవని మండిపడ్డారు. భూములలో సాగు చేసుకుంటున్న రైతులను, నివాసం ఉంటున్న పేదలను తొలగించడమే కానీ పెదాలకి భూమి ఇవ్వడానికి చేతులు రాని ప్రభుత్వాలకి కార్పొరేట్లకి మాత్రం వేలాది ఎకరాలు భూమిని కారుచౌకగా కట్టబెట్టేస్తున్నారని విమర్శించారు. విజయనగరం జిల్లాలో ఎస్.కోట నియోజవర్గంలో బౌదార ప్రాంతంలో అనాడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం సుమారు 1100 ఎకరాల్లో 900 ఎకరాలు ప్రభుత్వ భూమిని జిందాల్ కంపెనీకి ఇవ్వతలపెట్టి బాక్సైట్ శుద్ధి కర్మాగారాన్ని ఏర్పాటు చేయాలని తలంపుతో ఆనాటి జిల్లా జాయింట్ కలెక్టర్ జగన్మోహన్ రావు నేతృత్వంలో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టిందన్నారు గుర్తు చేశారు. ప్రస్తుత ఉన్నా జిల్ల కలెక్టర్ ఇటీవల కాలంలో మీడియాలో ఏ ప్రభుత్వము భూసేకరణ జరపలేదని మాట్లాడారు భూసేకరణ చేయకుంటే ప్రజాభిప్రాయం ఎందుకు జరిగిందో నేడున్న కలెక్టర్ గారు సమాధానం చెప్పాలన్నారు. ఆనాడు బాక్సైట్ శుద్ధి కర్మాగారం ఏర్పాటు చేసే తాటిపూడి లాంటి నదీ జలాలు కలుషితం అవుతాయని దీని వలన ప్రజల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతుందని అరకు, అనంతగిరి మండలాల్లోని బాక్సైట్ ను తవ్వి వెలికి తీస్తే జీవనదులు నశిస్తాయని గిరిజనుల బతుకులు చిన్నాభిన్నం అవుతాయని సిపిఐ తదితర వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఎన్నో పోరాటాలు చేశామని తెలిపారు. ఆనాడు ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొన్న సిపిఐ తదితర వామపక్ష పార్టీల, ప్రజా సంఘాల నాయకులను ఆనాటి అధికార పార్టీ పాలకులు పోలీసులను ఉపయోగించి అక్రమంగా అరెస్టు చేయించి జైలుపాలు చేసి చీకటి కోణంలో భూములను లాక్కొని జిందాల్ కంపెనీకి కట్టబెట్టారని గుర్తు చేశారు. జిందాల్ కి కేటాయించిన భూముల్లో ఎమ్.ఎస్.ఎమ్.ఇ పార్కులకి సిపిఐ వ్యతిరేకం కాదు కానీ 2007 లో ఎకరాకి ఇచ్చిన 4 లక్షల 10 వేలు కాకుండా నేడు అక్కడ పలుకుతున్న ధరలకి అనుగుణంగా ధర పెంచి ఇప్పించాల్సిన భాధ్యత ప్రభుత్వం పైనే ఉన్నదన్నారు. అదేవిధంగా భూమి పై ఉన్న సాగుదారులకి కూడా పరిహారం ఇప్పించాల్సిన భాధ్యత కూడా ప్రభుత్వం ఉన్నదన్నారు. తాటిపూడి రిజర్వాయర్ నీటిని ప్రాజక్టు నిర్మాణం చేసిన 20 ఏళ్ళ తర్వాత కేవలం ఎస్. కోట నియోజకవర్గంలో ప్రజలకి త్రాగు, సాగు నీటికే ఉపయోగిస్తామని ఆనాటి పెద్దలకి ఇచ్చిన హామీని ప్రభుత్వం అమలు చేయాలని నేడున్న పరిశ్రమలతో పాటు ఈ ప్రాంతంలో కొత్తగా వచ్చే పరిశ్రమలకి నేడు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేసి ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ద్వారా వచ్చే నీటిని పరిశ్రమలకి ఇవ్వాలని సూచన చేశారు. ఆందోళనకారుల పై దాడులను, నిర్బంధాలను, అక్రమ కేసులను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలియచేశారు. పేదలకి చెందాల్సిన పరిహారంలో అవకతవకలు జరిగాయని అనేక ఆరోపణలు వచ్చాయని దీనిపై తగు న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ, సహాయ కార్యదర్శి బుగత అశోక్, అలమండ ఆనందరావులు పాల్గొన్నారు.

# జులై 9 దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి.

సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కే. సుబ్బారావమ్మ పిలుపు.

18 మందితో సిఐటియు పట్టణ నూతన కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా ఏ. జగన్ మోహన్ రావు, బి. రమణ, కోశాధికారిగా యూఎస్ రవికుమార్ ఎన్నిక.






విజయనగరం, : సెంటర్ అఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ సిఐటియు విజయనగరం 4 వ నగర మహాసభ ఏ. జగన్మోహన్రావు అధ్యక్షతన ఎన్ పి ఆర్ శ్రామిక భవన్, సిఐటియు కార్యాలయం కేఎల్ పురం నందు జరిగింది. మహాసభ ప్రారంభ సూచికగా సిఐటియు



అరుణ పతాకాన్ని నగర ఉపాధ్యక్షులు రెడ్డి శంకర్రావు ఆవిష్కరించారు. మహాసభకు ముఖ్య వక్త గా హాజరైన సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె సుబ్బారావమ్మ ప్రారంభ ఉపన్యాసం చేశారు. ఆమె మాట్లాడుతూ కార్మిక వర్గంపై కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పెద్ద ఎత్తున దాడి చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. బ్రిటిష్ కాలం నాడు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కార్పొరేట్ శక్తులకు, యాజమాన్యాలకు అనుకూలంగా 4 కోడ్లు రూపంలో అమలు చేస్తున్నారని, కార్మిక శాఖను పూర్తిగా నిర్వీర్యం చేశారని మండిపడ్డారు.లేబర్ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో పరిశ్రమల్లో కార్మికులకు భద్రత లేదని, తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, అందుకు ప్రభుత్వ విధానాలే కారణమన్నారు. 2012 నుంచి కనీస వేతనాల సవరణ జరగలేదని, బోర్డును కూడా వేయలేదు సరి కదా జాతీయ కనీస వేతనం 178 రూపాయలునే అమలు చేస్తామని కేంద్రంలో మోడీ ప్రభుత్వం నిర్ణయం చేసిందన్నారు. ఒకే దేశం ఒకే ఎన్నిక అంటున్న బిజెపి ప్రభుత్వం, దాన్ని బలపరుస్తున్న ఏపీలో కూటమి ప్రభుత్వం ఒకే రకమైన పని చేస్తున్న ఔట్సోర్సింగ్ కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఎందుకు జీతం ఇవ్వడం లేదని ప్రశ్నించారు. నైట్ షిఫ్ట్ లో మహిళలతో పనికి అనుమతి ఇచ్చిన ప్రభుత్వం వారికి కనీస వేతనం, పని భద్రత, గ్రాట్యూటీ, పెన్షన్ తో కూడిన రిటైర్మెంట్ బెనిఫిట్ ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. దేశ ఆర్థిక వ్యవస్థకు గుండెకాయ లాంటి ఎల్ఐసి పోస్టల్ టెలికం స్టీల్ ప్లాంట్ రైల్వే ఆర్మీ వంటి వ్యవస్థలను పూర్తిగా అమ్మటం, బలహీనపరచడం వల్ల దేశ భద్రతే ప్రమాదంలో పడుతుందన్నారు. ఉపాధి లేక,ధరలు పెరిగి సామాన్యులు విలవిలలాడుతుంటే మోడీ, బాబులు యోగా చేస్తున్నారని ధ్వజమెత్తారు. పేదరిక నిర్మూలన, ధరలు తగ్గింపు, ఉపాధి కల్పనపై పాలకులు దృష్టి పెట్టాలని కోరుతూ జులై 9న దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్లు ఒకరోజు సమ్మెకు పిలిపిచ్చాయని, సంఘాలతో నిమిత్తం లేకుండా యావత్ కార్మిక వర్గం ,రైతాంగం సమ్మెలో పాల్గొని ప్రభుత్వాలకు తమ యొక్క నిరసన తెలియజేయాలని పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కే. సురేష్ మాట్లాడుతూ ప్రజలు కార్మికులపై రాజకీయ పార్టీల విధానాలే ప్రభావం చూపుతున్నాయని, 8 గంటల పని దినాన్ని 10 గంటలకు కూటమి ప్రభుత్వం పెంచితే, దానిపై వైసిపి పల్లెత్తు మాట్లాడకపోవడం వారి వర్గ దృక్పథానికి నిదర్శనమని, కార్మికులంతా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. అనంతరం సిఐటియు నగర కార్యదర్శి ప్రవేశపెట్టిన రిపోర్టును మహాసభ ఆమోదించింది. 18 మందితో నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికయింది. అధ్యక్ష కార్యదర్శులుగా ఏ. జగన్మోహన్రావు, బి .రమణ, కోశాధికారిగా యూఎస్ రవికుమార్, ఉపాధ్యక్షులుగా రెడ్డి శంకర్రావు, సహాయ కార్యదర్శులుగా కే .ప్రభ, ఎస్ రామనాయుడు, కమిటీ సభ్యులుగా మహాలక్ష్మి, బి భాస్కరరావు, సునీత, స్వప్న, నందిని, సురేష్, అప్పారావు, సత్యం ,సురేష్ ,రాజు, లక్ష్మీ, ఎన్నికయ్యారు. సిఐటియు నగర ఉపాధ్యక్షులు రెడ్డి శంకర్రావు మాట్లాడుతూ విజయనగరం పట్టణంలో కార్మిక వర్గ సమస్యల మీద పోరాడే బలమైన శక్తిగా సిఐటియు విస్తరణకు నూతన కమిటీ కృషి చేయాలని ఆకాంక్షించారు.

# బాధ్యతగా రెవెన్యూ సేవలు అందించండి

రెవెన్యూ అంశాల పరిష్కారంలో ప్రగతి స్పష్టంగా కనిపించాలి.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదు

జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్




పలాస/ శ్రీకాకుళం,: ప్రజలకు రెవిన్యూ సేవలు అందించడంలో బాధ్యతగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. పలాస రైల్వే గ్రౌండ్ లోని సమావేశ మందిరంలో డివిజన్లోని తాసిల్దార్లు, ఉప తాసిల్దార్లు, హెచ్.డి.టీలు, ఆర్ ఎస్ డిటీలు, మండల సర్వేయర్లు, వి.ఆర్.ఓ లతో రెవెన్యూ అంశాలపై సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. మండలాల వారిగా ప్రజా సమస్యల పరిష్కార వినతులు , 22 ఎ నిషేధ భూముల వివరాలు , ఇళ్ల స్థలాల రీ వెరిఫికేషన్, తదితర రెవిన్యూ అంశాల ప్రగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుండి వచ్చిన వినతులను క్షేత్రస్థాయిలో ఎంత వరకు పరిష్కరించినది, పరిష్కారం చూపవలసినవి మండల గ్రీవెన్స్ మానిటరింగ్ అధికారి శ్రద్ధ వహించాలని ఆదేశించారు. వినతులు ఏ కారణం చేత పరిష్కారంకాబడలేదు కారణాన్ని ఎండార్స్మెంటులో ఫిర్యాదుదారునికి తెలపాలని సూచించారు. 22 ఎ నిషేధ భూములను గుర్తించి పరిష్కారానికి నివేదిక అందజేయాలని సూచించారు. 22 ఏ ఎటువంటి కేసులు పెండింగ్ లేకుండా పూర్తి చేయాలన్నారు. ఇండ్ల స్థలాల రీ వెరిఫికేషన్ ను పక్కాగా పూర్తిచేయాలని, ఇండస్థలాల కొరకు ఎన్ని దరఖాస్తులు పెండింగ్లో ఉన్నవి, అందుబాటులో ఉన్న భూమి వివరాలను సిద్ధం చేయాలని తాసిల్దార్లను ఆదేశించారు. రీ సర్వేలో వచ్చిన డి పట్టా భూములకు 1బి రానటువంటి కేసుల వివరాలను నివేదిక అందజేస్తే ప్రభుత్వానికి పరిష్కారం కోసం సమర్పిస్తామన్నారు. రెవెన్యూ అశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. సమస్యల పరిష్కారం, ప్రగతిని ఎప్పటికప్పుడు సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ఆర్డీవో జి.వెంకటేష్, జిల్లా ఉద్యాన వన అధికారి సీహెచ్.శంకర్ దాసు, జిల్లా సెరీ కల్చర్ అధికారి పి.చంద్ర జీవన్, జిల్లా పర్యాటక శాఖ అధికారి పి.నారాయణ రావు, తాసిల్దార్ టి.కళ్యాణ చక్రవర్తి, డివిజన్ స్థాయి అధికారులు, రెవెన్యూ అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారం పై జిల్లా
# అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి.

జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్



విశాఖపట్నం, : ప్రజా సమస్యల పరిష్కార వేదిక "పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్" లో వచ్చిన అర్జీలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన కలెక్టరేట్లో ప్రజా సమస్యల పరిష్కారిక వేదికలో జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి భవాని శంకర్, చీఫ్ సిటీ ప్లానర్ ప్రభాకర్ తో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి పరిష్కరించాలని సంబంధిత జిల్లా అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చే వినతలకు ప్రజలు సంతృప్తి చెందే విధంగా నాణ్యమైన పరిష్కారం చూపాల న్నారు. క్షేత్రస్థాయి వెళ్లి అర్జీదారులతో సావధానంగా మాట్లాడి ఎండార్స్మెంట్ ఇచ్చి సమస్యలను పరిష్కరించాలన్నారు. కేవలం క్రింది స్థాయి సిబ్బందిపై వదిలేయకుండా జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రజల నుండి ఫీడ్ బ్యాక్ స్వీకరిస్తున్నందున ప్రజలు సంతృప్తే ధ్యేయంగా అధికారులు పనిచేయాలన్నారు. ఇకపై ప్రజల సమస్యలు పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. లో 402 అర్జీలు. .సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు ప్రజల నుంచి వివిధ సమస్యలపై మొత్తం 402వినతులు అందాయి. వాటిలో రెవెన్యూ శాఖకు చెందినవి 159 ఉండగా, పోలీసు శాఖకు సంబంధించి 21, జీవీఎంసీ సంబంధించి 84 ఉన్నాయి. అలాగే ఇతర విభాగాలకు సంబంధించి 138వినతులు వచ్చాయని కలెక్టరేట్ అధికారులు తెలిపారు.

### విశాఖ స్టీల్ ప్లాంట్ లో పనిచేస్తున్న ఉక్కు నిర్వాసిత

కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించి చర్యలు తీసుకోవాలని విశాఖ ఉక్కు నిర్వాసితుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చారు. తాను విఖలాంగురాలని 2022 మార్చ్ వరకు పెన్షన్ వచ్చిందని ఆ తర్వాత నుండి పెన్షన్ రావడం లేదని పెన్షన్ మంజూరు చేయమని సత్యవతి అనే మహిళ కలెక్టర్ వినతి పత్రం అందజేశారు. కార్పొరేట్ పాఠశాలలో జర్నలిస్ట పిల్లలకు 50% ఫీజు రాయితీ కల్పించాలని, కార్పొరేట్ హాస్పిటల్లో జర్నలిస్టులకు వైద్య పరీక్షలు చేయించాలని కోరుతూ పలు జర్నలిస్ట్ సంఘ నాయకులు కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్నారు.

### ఆయుధ తయారీలో భారత్ మార్క్..

# పెరుగుతున్న తయారీ కేంద్రాలు



ఒకప్పుడు రష్యా, అమెరికా, ఫ్రాన్స్ వంటి దేశాల నుంచి రక్షణ దిగుమతులపై ఎక్కువగా ఆధారపడిన భారతదేశం ప్రస్తుతం స్వయం సమృద్ధి పొందుతున్న సైనిక శక్తిగా అభివృద్ధి చెందుతోంది. 'ఆత్మనిర్భర్ భారత్', 'మేక్ ఇన్ ఇండియా' వంటి కార్యక్రమాల వల్ల దేశంలో ఇప్పుడు దాని సొంత ట్యాంకులు, క్షిపణులు, ఫైటర్ జెట్‌లు, ఫిరంగి, జలాంతర్గాములను ఉత్పత్తి చేస్తున్నారు. రక్షణ సామర్థ్యాల్లో భారత వృద్ధిని తెలియజేస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు. భారతదేశంలో హైదరాబాద్, పుణే, జబల్పూర్, బెంగళూరు, నాగ్‌పూర్ మరియు కొచ్చి వంటి నగరాలు వాటి ఐటీ, పారిశ్రామిక బలానికి మాత్రమే కాకుండా ఆధునిక ఆయుధాల ఉత్పత్తికి కీలక కేంద్రాలుగా కూడా వేగంగా గుర్తింపు పొందుతున్నాయి. డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్‌డీఓ), హిందూస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్(హెచ్ఏఎల్), భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ వంటి ప్రధాన రక్షణ సంస్థలు, అనేక ప్రైవేట్ సంస్థలు ఈ ప్రాంతాల్లో తయారీ కేంద్రాలను నెలకొల్పాయి. ఇటీవల బెంగళూరులోని హెచ్ఏఎల్ అభివృద్ధి చేసిన 'తేజస్' ఫైటర్ జెట్‌ను భారత వైమానిక దళంలో చేర్చారు. పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసిన తేజస్, క్షిపణి లాంచర్లు, స్మార్ట్ రాడార్ వ్యవస్థలు, సూపర్‌సోనిక్ సామర్థ్యాలతో సహా అధునాతన లక్షణాలతో రూపొందించారు. భారతదేశ వైమానిక పోరాట నౌకాదళాన్ని మరింత బలోపేతం చేయడానికి హెచ్ఏఎల్ ఇప్పుడు మరింత అధునాతన వెర్షన్ 'తేజస్ మార్క్ 2'పై పని చేస్తోంది. తమిళనాడులోని అవడిలో ఉత్పత్తి చేసిన అర్జున్ ట్యాంక్, పాకిస్తాన్ ట్యాంకుల కంటే యుద్ధంలో అత్యుత్తమమైనదిని పరిగణిస్తున్నారు. అలాగే జబల్పూర్‌లోని గన్ క్యారేజ్ ఫ్యాక్టరీ 'ధనుష్' ఫిరంగిని అభివృద్ధి చేసింది. దీనిని 'స్వదేశీ బోఫోర్స్' అని పిలుస్తారు. అలాగే హైదరాబాద్‌లో డీఆర్‌డీఓ, భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (బీడీఎల్) సంయుక్తంగా ఆకాశ్ మరియు నాగ్ క్షిపణులను ఉత్పత్తి చేస్తున్నాయి. ఆకాశ్ క్షిపణి వాయు రక్షణ కోసం రూపొందించారు. బ్రహ్మోస్ క్షిపణి ప్రారంభంలో భారతదేశం, రష్యా మధ్య జాయింట్ వెంచర్ అయినప్పటికీ ఇప్పుడు దీనిని దేశీయంగా తయారు చేస్తున్నారు. భారతదేశపు మొట్టమొదటి స్వదేశీ విమాన వాహక నౌక, ఐఎన్ఎస్ విక్రాంత్, కొచ్చిలో నిర్మించారు. అదనంగా విశాఖపట్నంలో నిర్మించిన అణు జలాంతర్గామి ఐఎన్ఎస్ అరిహంత్‌ను స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తుంది. భారతదేశం సముద్రంలో సూపర్ పవర్‌గా మారుతుందని నిపుణులు చెబుతున్నారు. అలాగే చండీగఢ్, కాన్పూర్‌లోని ఆయుధ కర్మాగారాల్లో ఇప్పుడు ఐఎన్ఎస్ఏఎస్ రైఫిల్, ఏకే-203, కార్బైన్‌ల వంటి చిన్న ఆయుధాలను తయారు చేస్తున్నారు.

### ప్రయాణీకులకు బ్యాడ్ న్యూస్..


# రైల్వే టికెట్ ఛార్జీల పెంపు..!



ట్రైన్ టికెట్ ధరలు స్వల్పంగా పెరగనున్నాయి. జులై 1 నుంచి పెరిగిన ధరలు అమల్లోకి రానున్నాయి. నాన్ ఏసీ మెయిల్/ ఎక్స్‌ప్రెస్ ట్రైన్ టికెట్ ధర కిలోమీటర్‌కు 1 పైసా, ఏసీ తరగతి టికెట్ ధర కిలోమీటరుకు 2 పైసలు చొప్పున పెరగనున్నాయి. రైల్వే వర్గాలను ఉటంకిస్తూ పలు ఆంగ్లమీడియా వెబ్‌సైట్లలో వార్తలు వస్తున్నాయి. ట్రైన్ టికెట్ ధరలు స్వల్పంగా పెరగనున్నాయి. జులై 1 నుంచి పెరిగిన ధరలు అమల్లోకి రానున్నాయి. నాన్ ఏసీ మెయిల్/ ఎక్స్‌ప్రెస్ ట్రైన్ టికెట్ ధర కిలోమీటర్‌కు 1 పైసా, ఏసీ తరగతి టికెట్ ధర కిలోమీటరుకు 2 పైసలు చొప్పున పెరగనున్నాయి. రైల్వే వర్గాలను ఉటంకిస్తూ పలు ఆంగ్లమీడియా వెబ్‌సైట్లలో వార్తలు వస్తున్నాయి. దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. చాలా ఏళ్ల తర్వాత రైల్వే టికెట్ ధరలు సవరిస్తుండడం గమనార్హం. సబర్బన్ టికెట్ ధరలు, 500 కిలోమీటర్ల వరకు సెకండ్ క్లాస్ ప్రయాణానికి ఈ పెంపు వర్తించదు. 500 కిలోమీటర్లు దాటితే కిలోమీటరుకు ఒక పైసా చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. తత్కాల్ టికెట్‌కు సంబంధించి రైల్వే శాఖ ఇటీవలే కీలక నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఆధార్ అథంటికేషన్ ఉన్న వారికి తత్కాల్ టికెట్లు బుక్ చేసుకునే వెసులుబాటు కల్పించింది. జులై 1 నుంచి ఈ మార్పు అమల్లోకి రానుంది. అదే రోజు నుంచి టికెట్ ధరల పెంపు కూడా అమల్లోకి రానున్నట్లు రైల్వే వర్గాలు పేర్కొన్నాయి. నెలవారీ సీజన్ టికెట్ ధరల్లోనూ ఎలాంటి మార్పూ ఉండబోదని సంబంధిత వర్గాలు తెలిపాయి.


### హార్లే డేవిడ్సన్ లవర్స్‌కు శుభవార్త..

# అదిరే ఫీచర్స్‌తో నయా బైక్ రిలీజ్



మానవ జీవితంలో ద్విచక్ర వాహనాలు ప్రముఖ భాగంగా మారాయి. అవి లేకుండా రోజు గడవలేని పరిస్థితి నెలకొంది. యువత నుంచి పెద్దల వరకూ, పురుషులతో పాటు మహిళలు తమ అవసరాలను అనుగుణంగా ఉండే ద్విచక్ర వాహనాలను కొనుగోలు చేస్తున్నారు. చదువు పూర్తి చేసుకుని, ఉద్యోగంలో చేరిన యువత తొలి ప్రాధాన్యం కూడా ద్విచక్ర వాహనమే. ఈ నేపథ్యంలో పలు టూవీలర్ కంపెనీలు వివిధ రకాల మోడళ్లను మార్కెట్ లోకి విడుదల చేస్తున్నాయి. నాణ్యత, మన్నిక కలిగిన వాహనాలను తయారు చేస్తూ కొనుగోలుదారుల మన్ననలు పొందుతున్నాయి. అలాంటి కంపెనీల్లో హార్లే డేవిడ్సన్ ఒకటి. ప్రస్తుతం ఈ కంపెనీ మన దేశంలో తన 2025 మోటారు సైకిల్ లైనప్ ధరలను ప్రకటించింది. వాటి వివరాలు, ప్రత్యేకతలను తెలుసుకుందాం. మోటారు సైకిళ్లను ఇష్టపడే వారందరికీ హార్లే డేవిడ్సన్ బైక్ లు సుపరిచితమే. సాధారణ బైక్ లతో పోల్చితే వీటి ధర కొంచెం ఎక్కువగా ఉంటుంది. దీంతో చాలామంది రైడర్లు తమ జీవితంలో ఒక్కసారైనా వాటిని నడపాలని కోరుకుంటారు. డిజైన్, లుక్, సామర్థ్యం, నాణ్యత పరంగా హార్లే డేవిడ్సన్ బైక్ లు ఎప్పుడూ ముందు స్థానంలో ఉంటాయి. వీటిపై కూర్చుని డ్రైవింగ్ చేస్తుంటే ఒకరకమైన రాజసం కనిపిస్తుంది. ప్రస్తుతం ఈ కంపెనీ తన 2025 మోడళ్లను అధికారికంగా విడుదల చేసింది. దేశ వ్యాప్తంగా ఉన్న షోరూమ్ లలో ప్రీ బుకింగ్ లు కూడా మొదలయ్యాయి. ప్రముఖ టూ వీలర్ కంపెనీ హీరో మోటాకార్ప్ తో హార్లే డేవిడ్సన్ కు భాగస్వామ్యం కొనసాగుతోంది. ప్రస్తుతం మన దేశంలో విడుదల చేయనున్న వాహనాలపై మార్కెట్ లో ఆసక్తి నెలకొంది. వీటిలో ఎంట్రీ లెవల్ అయిన ఎక్స్ 440 ధరను రూ.2.39 లక్షలుగా నిర్ధారణ చేశారు. ఇక 2025 మోడళ్లలకు సంబంధించి నైట్ స్టర్ రూ.13.51 లక్షలు, నైట్ స్టర్ స్పెషన్ రూ.14.29 లక్షలు, స్పోర్ట్ స్టర్ ఎస్ రూ.16.70 లక్షలు పలుకుతున్నాయి. హెరిటేజ్ క్లాసిక్ రూ.23.85 లక్షలు, ఫ్యాట్ బోయ్ రూ.25.90 లక్షలు, పాన్ అమెరికా స్పెషల్ రూ.25.10 లక్షలు, బ్రేక్ అవుట్ రూ.37.19 లక్షలుగా ప్రకటించారు. ఇక సీవీవో మోడల్స్ లోని స్ట్రీట్ గ్లైడ్, రోడ్ గ్లైడ్ లను త్వరలోనే ప్రారంభించనున్నారు. వాటి ధరలు కూడా వెల్లడించాల్సి ఉంది. హార్లే డేవిడ్సన్ తన కొత్త లైనప్ మోడళ్లను అనేక అనేక ప్రత్యేకతలతో తీసుకువచ్చింది. ముఖ్యంగా డిజైన్ ను చ్హాలా ఆకర్షణీయంగా రూపొందించింది. పాత లైనప్ కు కొన్ని మార్పులు చేసి ఆధునాతనంగా మార్పులు చేసింది. ఇంజిన్, లుక్, టెక్నాలజీలపై శ్రద్ధ చూపింది. రైడర్లకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు, డ్రైవింగ్ సులభం చేసేందుకు కొత్త టెక్ ఫీచర్లను తీసుకువచ్చింది. ఈ కొత్త బైక్ లపై మార్కెట్ లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఆ తరహా మోడళ్లకు మన దేశంలో ఆదరణ పెరుగుతున్న నేపథ్యంలో హార్లే డేవిడ్సన్ మార్కెట్ లో ఇతర వాహనాలకు మంచి పోటీ ఇస్తుందని భావిస్తున్నారు.

# వాహనదారులకు గుడ్‌న్యూస్.. దేశంలో కొత్త ఫాస్ట్‌ట్యాగ్ రూల్స్.. కేవలం రూ.15కే టోల్ ఛార్జ్!




ఈ ఫాస్ట్ ట్యాగ్ రూల్స్ ఆగస్టు 15, 2025 నుండి దేశవ్యాప్తంగా ప్రారంభం కానుంది. అయితే ఇది జాతీయ రహదారులపై మాత్రమే చెల్లుతుంది. రాష్ట్ర రహదారులపై దీని ఉపయోగం చెల్లదు. ఈ చౌరవ రవాణాను మరింత సౌకర్యవంతంగా, ఆర్థికంగా మారుస్తుందని భావిస్తున్నారు.. దేశంలోని వాహనదారులకు శుభవార్త ఉంది. కేంద్ర రోడ్డు, రవాణా మంత్రి నితిన్ గడ్కరీ నిన్న జూన్ 18న ఒక పెద్ద ప్రకటన చేశారు. వార్షిక ఫాస్ట్ ట్యాగ్ పాస్ ప్రారంభం గురించి తెలియజేశారు. ఈ కొత్త పాస్ ప్రవేశపెట్టడం వల్ల ప్రైవేట్ వాహనదారులకు చాలా డబ్బు, సమయం ఆదా అవుతుంది. ఈ కొత్త ఫాస్ట్ ట్యాగ్ పాస్ ద్వారా, డ్రైవర్లు కేవలం రూ. 15కే టోల్ ప్లాజాను దాటగలరని, ఇది ప్రస్తుత ఖర్చు కంటే చాలా తక్కువ అని గడ్కరీ అన్నారు.

**రూ.15 తో టోల్ ప్లాజా ఛార్జ్**

వార్షిక ఫాస్ట్ ట్యాగ్ పాస్ ప్రయోజనాలను వివరిస్తూ, నితిన్ గడ్కరీ ఈ పాస్ ధర రూ.3000గా నిర్ణయించినట్లు చెప్పారు. దీనిలో వాహనదారులు 200 ప్రయాణాలు చేయవచ్చని చెప్పారు. ఇక్కడ 'ఒక ప్రయాణం' అంటే ఒక టోల్ ప్లాజాను దాటడం. ఈ లెక్క ప్రకారం.. రూ.3000కి 200 టోల్‌లను దాటడం అంటే టోల్‌కు కేవలం రూ.15 మాత్రమే ఖర్చవుతుందని అన్నారు. సాధారణంగా, మీరు ఏదైనా టోల్ ప్లాజా గుండా ఒకసారి వెళ్ళడానికి సగటున రూ.50 చెల్లిస్తే, 200 టోల్ ప్లాజాలను దాటడానికి మీరు మొత్తం రూ.10,000 ఖర్చు చేయాల్సి ఉంటుంది. కానీ వార్షిక పాస్‌ని ఉపయోగించడం ద్వారా మీరు నేరుగా రూ.7000 వరకు ఆదా చేయవచ్చు.

**కొత్త వార్షిక పాస్ ప్రయోజనాలు:** కొత్త వార్షిక పాస్ వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. మీరు ప్రస్తుతం ఉపయోగిస్తున్న ను తరచుగా రీఛార్జ్ చేసుకోవాలి. అయితే వార్షిక పాస్‌ను సంవత్సరానికి ఒకసారి మాత్రమే రీఛార్జ్ చేసుకోవాలి. దాని చెల్లుబాటు గడువు ముగిసిన తర్వాత మీరు దానిని మళ్ళీ పునరుద్ధరించాలి. ఈ వార్షిక పాస్ జారీ చేసిన తర్వాత ప్రజలు టోల్ చెల్లించడానికి పొడవైన క్యూలలో నిలబడే ఇబ్బంది నుండి కూడా బయటపడతారు. ఇది చాలా సమయాన్ని ఆదా చేస్తుంది. ఈ వార్షిక ఫాస్ట్ ట్యాగ్ పాస్ ఆగస్టు 15, 2025 నుండి దేశవ్యాప్తంగా ప్రారంభం కానుంది. అయితే ఇది జాతీయ రహదారులపై మాత్రమే చెల్లుతుంది. రాష్ట్ర రహదారులపై దీని ఉపయోగం చెల్లదు. ఈ చౌరవ రవాణాను మరింత సౌకర్యవంతంగా, ఆర్థికంగా మారుస్తుందని భావిస్తున్నారు.

# గుడ్‌న్యూస్.. ప్రపంచంలోనే అతి పొడవైన పైప్‌లైన్.. త్వరలోనే అందుబాటులోకి



ప్రాజెక్టును దాదాపు రూ.112 బిలియన్ల వ్యయంతో సిద్ధం చేస్తున్నారు. ఈ పైప్‌లైన్ ఇంధన సరఫరాలో వందలాది ట్రక్కులను ప్రపంచంలోనే అతి పొడవైన పైప్‌లైన్ భారతదేశంలో నిర్మిస్తున్నారు. అవును, దీనిని ఇండియన్ ఆయిల్, కలిపి నిర్మిస్తున్నాయి. దీని పొడవు 2800 కిలో మీటర్లు అని తెలిసింది. ఇకపోతే రూ. 112 బిలియన్ల వ్యయంతో ఈ భారీ పొడవైన గ్యాస్ పైప్‌లైన్‌ను నిర్మిస్తున్నారు. ఈ పైప్‌లైన్ గుజరాత్ లోని కాండ్లా నుండి ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్ వరకు విస్తరించి ఉంది. ఇది ఈ సంవత్సరం అందుబాటులోకి రానుందని భావిస్తున్నారు. ఇందులో ఇండియన్ ఆయిల్ 50 శాతం వాటాను కలిగి ఉండగా, బిపిసిఎల్, హెచ్‌పిసిఎల్ 25-25 శాతం వాటాను కలిగి ఉన్నాయి. దీనివల్ల ఇంధన రవాణా ఖర్చు గణనీయంగా తగ్గుతుందని, రోడ్డు ప్రమాదాలను నివారించడంలో సహాయపడుతుందని చెబుతున్నారు. ఈ ప్రాజెక్టును దాదాపు రూ.112 బిలియన్ల వ్యయంతో సిద్ధం చేస్తున్నారు. ఈ పైప్‌లైన్ ఇంధన సరఫరాలో వందలాది ట్రక్కులను భర్తీ చేస్తుంది. అందిన సమాచారం ప్రకారం, ఉత్తరప్రదేశ్‌లోని 18 జిల్లాలు ప్రపంచంలోనే అతి పొడవైన %ట్రా+% పైప్‌లైన్ పథకం ద్వారా ప్రత్యక్షంగా ప్రయోజనం పొందుతాయి. ఈ గ్యాస్ పైప్‌లైన్ పథకం వల్ల ఉత్తరప్రదేశ్ మాత్రమే కాకుండా మధ్యప్రదేశ్, గుజరాత్ కూడా ప్రయోజనం పొందుతాయని సమాచారం. ఈ ప్రాజెక్టులో కొంత భాగం ఇప్పటికే ప్రారంభమైంది. ఈ నెట్‌వర్క్ ఏటా 8.3 మిలియన్ టన్నుల ని రవాణా చేయగలదు. 8.3 మిలియన్ల అంటే భారతదేశ మొత్తం డిమాండ్‌లో దాదాపు 25శాతం ఈ పైప్‌లైన్ ద్వారా సరఫరా చేయబడుతుంది.

ఇందులో ఇండియన్ ఆయిల్ 50 శాతం వాటాను కలిగి ఉండగా, బిపిసిఎల్, హెచ్‌పిసిఎల్ 25-25 శాతం వాటాను కలిగి ఉన్నాయి. దీనివల్ల ఇంధన రవాణా ఖర్చు గణనీయంగా తగ్గుతుందని, రోడ్డు ప్రమాదాలను నివారించడంలో సహాయపడుతుందని చెబుతున్నారు. ఈ

# వాషింగ్ మెషీన్ సామర్థ్యం కేజీల అర్థం ఏంటి? దీనిని ఎలా లెక్కిస్తారు?



బట్టలు లోడ్ చేసేటప్పుడు యంత్రం సామర్థ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం. మెషీన్ డ్రమ్‌ను మూడు భాగాలుగా నింపాలి. ఒక భాగం బట్టలు, ఒక భాగం గాలి, ఒక భాగం నీరు. అలాగే కరిగే డిటర్జెంట్ కోసం. ఇది బట్టలు బాగా.. ఎవరైనా 'వాషింగ్ మెషిన్' కొనాలంటే ముందుగా దాని సామర్థ్యంపై దృష్టి సారిస్తాము. అంటే ఎన్ని కిలోలు అని. ఇందులో 6.5 కిలోలు, 7 కిలోలు, 8 కిలోలు మొదలైనవి. కానీ చాలా మంది ఈ కిలో ఎంత బరువును సూచిస్తుందో తెలియక తికమక పడుతుంటారు. ఇది తడి బట్టల బరువునా లేదా పొడి బట్టల బరువునా? అలాగే అది మన రోజువారీ అవసరాలకు ఎలా సంబంధం కలిగి ఉంటుంది? దీన్ని వివరంగా అర్థం చేసుకుందాం. నిజానికి వాషింగ్ మెషీన్ సామర్థ్యం పొడి బట్టల బరువును సూచిస్తుంది. అంటే 7 కిలోల యంత్రం అంటే మీరు ఒకేసారి 7 కిలోల పొడి బట్టలను అందులో ఉతకవచ్చు. ఈ బరువు బట్టలు ఉతకడానికి ముందు తడిసిన తర్వాత లేదా నీటిని పీల్చుకున్న తర్వాత కాదు. ఉదాహరణకు 7 కిలోల వాషింగ్ మెషీన్‌లో మీరు 2 జీన్స్, 2-3 షర్టులు, కొన్ని లోదుస్తులు, ఒక టవల్‌ను సులభంగా ఉతకవచ్చు. అయితే ఈ సంఖ్య బట్టల ఫాబ్రిక్, డిజైన్‌పై కూడా ఆధారపడి ఉంటుంది. శీతాకాలపు భారీ బట్టలు త్వరగా బరువు పెరుగుతాయి. అయితే తేలికపాటి వేసవి బట్టలు ఎక్కువ బరువు కలిగి ఉంటాయి. యంత్రం సామర్థ్యాన్ని అర్థం చేసుకోవడం కొనుగోలు సమయంలోనే కాకుండా దాని సరైన ఉపయోగంలో కూడా చాలా ముఖ్యం. ఒకేసారి ఎక్కువ బట్టలు ఉతకడం వల్ల సమయం, విద్యుత్ ఆదా అవుతుందని భావించి చాలా మంది యంత్రాన్ని ఓవర్‌లోడ్ చేస్తారు. కానీ వాస్తవం ఏమిటంటే ఇలా చేయడం వల్ల బట్టలు సరిగ్గా శుభ్రం కావు. కానీ యంత్రం మోటారు కూడా అధిక ఒత్తిడికి గురవుతుంది. దీని కారణంగా యంత్రం త్వరగా దెబ్బతింటుంది. మరోవైపు యంత్రాన్ని దాని సామర్థ్యం కంటే చాలా తక్కువగా నింపి ఉపయోగిస్తే, అది విద్యుత్, నీటిని వృధా చేస్తుంది.

# స్వల్పంగా తగ్గిన బంగారం, వెండి ధరలు.. హైదరాబాద్‌లో తులం ఎంతంటే..



బంగారం, వెండి ఆభరణాలను కొనుగోలు చేసేటప్పుడు, నాణ్యతపై శ్రద్ధ వహించడం ముఖ్యం. హాల్‌మార్క్‌ను తనిఖీ చేసిన తర్వాతే బంగారం కొనండి. హాల్‌మార్క్ చేసిన బంగారానికి ప్రభుత్వం హామీ ఇస్తుందని చెప్పవచ్చు. భారతదేశంలో హాల్‌మార్క్‌లను బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్.. నేడు బంగారం, వెండి ధరలు మళ్లీ తగ్గాయి. ఇరాన్-ఇజ్రాయెల్ ఉద్రిక్తతలు, డాలర్ అస్థిరత వంటి ఇటీవలి ప్రపంచ మరియు భౌగోళిక రాజకీయ కారకాలు బంగారం ధరలను ప్రభావితం చేస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధరలో హెచ్చుతగ్గుల ప్రభావం దేశీయ మార్కెట్‌లో కనిపిస్తోంది. జూన్ 24న దేశీయంగా 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర లక్షా 680 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర 92, 290 రూపాయల వద్ద ఉంది. ఇరాన్ ఫోర్డో అణు కేంద్రంపై అమెరికా వైమానిక దాడి చేసినప్పటికీ, సోమవారం అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధర 0.27% తగ్గింది. భారతదేశంలోని మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ లో సోమవారం మధ్యాహ్నం బంగారం ధరలు దాదాపు స్థిరంగా ఉన్నాయి . ప్రారంభ వాణిజ్యంలో ఇది కేవలం 0.06% స్వల్ప క్షీణతతో ట్రేడవుతోంది. అంతర్జాతీయ మార్కెట్లో ధరలు ఒత్తిడిలో ఉన్నప్పటికీ, రూపాయి బలహీనత భారతదేశంలో బంగారం ధరలకు మద్దతు ఇస్తోంది. ఈ ధరలు రాష్ట్రాలను బట్టి మారుతూ ఉంటుంది. జీఎస్టీ, ఇతర ఛార్జీలు కలిపి ధరలు మరింత పెరుగుతాయని గుర్తించుకోండి.

**ఇక దేశంలోని ప్రధాన నగరాల్లో ధరల వివరాలు:** ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర లక్షా 830 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర 92,440 రూపాయలు ఉంది.

ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర లక్షా 680 రూపాయలు ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర 92,290 రూపాయల వద్ద కొనసాగుతోంది.

ఇక హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర లక్షా 680 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర 92,290 రూపాయల వద్ద కొనసాగుతోంది.

ఇక వెండి ధర విషయానికొస్తే ఇది కూడా స్వల్పంగానే తగ్గుముఖం పట్టి ప్రస్తుతం కిలో వెండి ధర లక్షా 990 రూపాయల వద్ద ఉంది.

**బంగారం కొనేటప్పుడు గుర్తుంచుకోవలసిన విషయాలు:** బంగారం, వెండి ఆభరణాలను కొనుగోలు చేసేటప్పుడు, నాణ్యతపై శ్రద్ధ వహించడం ముఖ్యం. హాల్‌మార్క్‌ను తనిఖీ చేసిన తర్వాతే బంగారం కొనండి. హాల్‌మార్క్ చేసిన బంగారానికి ప్రభుత్వం హామీ ఇస్తుందని చెప్పవచ్చు. భారతదేశంలో హాల్‌మార్క్‌లను బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ జారీ చేస్తుంది. వేర్వేరు క్యారెట్లు వేర్వేరు హాల్ మార్క్ సంఖ్యలను కలిగి ఉంటాయి. మీరు దాన్ని చూసి బంగారం కొనవచ్చు.

# 2025 తస్మాత్ జాగ్రత్త..
# స్టార్ హీరోయిన్ హెచ్చరిక



వరుస ట్రాజిక్ ఘటనలు స్టార్ హీరోయిన్ కంగన రనౌత్ ని భయపెట్టినట్టే కనిపిస్తోంది.

వరుస ట్రాజిక్ ఘటనలు స్టార్ హీరోయిన్ కంగన రనౌత్ ని భయపెట్టినట్టే కనిపిస్తోంది. అహ్మదాబాద్ లో ఎయిర్ ఇండియా విమానం కుప్పకూలిన ఘటనలో విమానంలోని 241 మంది మరణించడం, విమానం పడ్డ భవంతిలో 20 మంది పైగా విద్యార్థులు మరణించడం.. అంతకుముందు ఇండియా- పాకిస్తాన్ వార్.. ఇవన్నీ కంగనను కలతకు గురి చేసాయి. ఇంతలోనే ఇప్పుడు సీనియర్ నటి కరిష్మా కపూర్ మాజీ భర్త సంజయ్ కపూర్ ఆకస్మిక మరణం తనలో భయాన్ని బయటపెట్టింది. మొదట గుండె నొప్పి కారణంగా సంజయ్ మరణించాడని ప్రచారమైంది. కానీ ఆ తర్వాత అసలు నిజం తెలిసింది. అతడు మైదానంలో పోలో ఆడుతుండగా ఒక తేనెటీగ అకస్మాత్తుగా అతడి గొంతులోకి దూరింది.. గొంతు నాళంలో అది తీవ్రంగా కుట్టడంతో అలెర్జీ కారణంగా శ్వాసనాళం మూసుకుపోయింది. ఈ తీవ్ర పరిణామానికి వెంటనే అతడికి గుండె నొప్పి వచ్చి మరణించాడు. నేచురల్ స్టార్‌పై తమిళ్ డైరెక్టర్ ఇంట్రెసింగ్ పోస్ట్! ఇది నిజంగా షాకిచ్చే ఘటన. అందుకే జరగకూడనివి అన్నీ జరుగుతున్నాయి.. 2025 లో వరస ఘటనలు కలచి వేస్తున్నాయని కంగన సోషల్ మీడియాలో ఆందోళన చెందింది. ఈ ఏడాది ఇంకా ఏం జరుగుతాయో.. ఏం చూడబోతున్నామో.. తస్మాత్ జాగ్రత్త! అంటూ హెచ్చరించింది. నిజంగానే కంగన హెచ్చరికను ఒక మేల్కొలుపుగా భావించాలి. పారిశ్రామికవేత్త సంజయ్ కపూర్ ఆకస్మిక మరణంతో షాక్‌కు గురైన కంగనా తన ఇన్‌స్టాగ్రామ్ కథనాలలో ఇలా రాసింది. మరో నమ్మశక్యం కాని సంఘటన.. సంజయ్ కపూర్ (కరిష్మా కపూర్ మాజీ భర్త) పోలో మైదానంలో ఉన్నప్పుడు, ఒక తేనెటీగ అతని నోటిలోకి వెళ్లి (అవును పోలో మైదానంలో మధమక్కి) అతడిని కుట్టి అతడి శ్వాసనాళాన్ని అడ్డుకుంది. అతడు ఊపిరి ఆడలేకపోయాడు, కాబట్టి అతడు ఆటను ఆపమని కోరాడు.. కానీ వెంటనే గుండెపోటుతో మరణించాడు. ఇంతకుముందు కరిష్మా కపూర్ సోదరి కరీనా కపూర్ భర్త సైఫ్ అలీఖాన్ పై దుండగుడి కత్తి పోట్ల సమయంలోను కంగన తనదైన శైలిలో స్పందించిన



# ఆ టాప్ హీరోయిన్
# రీ ఎంట్రీ ఉందా లేదా..?

**ఇక పెళ్లి ఆ వెంటనే తల్లి అవ్వడంతో ఆసిన్ కంప్లీట్ ఫ్యామిలీ ఉమెన్ గా మారింది.**

**అందుకే ఈ పదేళ్లలో కనీసం ఒక సినిమా వేడుకల్లో కూడా సరదాగా కూడా కనిపించలేదు ఆసిన్.**

సౌత్ స్టార్ హీరోయిన్ అసిన్ తెలుగులో కూడా సూపర్ హిట్ సినిమాల్లో నటించింది. అటు సీనియర్ స్టార్స్ తో పాటు ప్రభాస్, పవన్ కళ్యాణ్ లాంటి స్టార్స్ తో కూడా అమ్మడు నటించింది. ఐతే సౌత్ తో పాటు బాలీవుడ్ లో కూడా సూపర్ హిట్ సినిమాల్లో నటించిన ఆసిన్ అక్కడ మంచి క్రేజ్ సంపాదించింది. ఐతే పెళ్లి తర్వాత అమ్మడు పూర్తిగా సినిమాలకు దూరమైంది. ఈమధ్య పెళ్లి తర్వాత చాలా మంది కెరీర్ కు గ్యాప్ ఇచ్చి మళ్లీ రీ ఎంట్రీ ఇచ్చి సర్ ప్రైజ్ చేస్తున్నారు. అఫ్కోర్స్ హీరోయిన్ పాత్రలే చేయకపోయినా సరే సపోర్టింగ్ రోల్స్ లో తమ సత్తా చాటుతున్నారు. నేచురల్ స్టార్‌పై తమిళ్ డైరెక్టర్ ఇంట్రెసింగ్ పోస్ట్! 20 ఏళ్ల క్రితం యూఎస్ వెళ్లిన లయ మళ్లీ తమ్ముడు సినిమాతో మేకప్ వేసుకున్నారు. ఐతే అసిన్ కి మళ్లీ సినిమాల్లో నటించే ఆలోచన ఉందా లేదా అన్నది తెలియాల్సి ఉంది. బాలీవుడ్ లో వరుస సినిమాలు చేస్తూ సడెన్ గా కెరీర్ కి ఫుల్ స్టాప్ పెట్టేసింది అమ్మడు. 2015 లో అసిన్ చివరగా ఆల్ ఈజ్ వెల్ సినిమా చేసింది. ఆ తర్వాత ఏ సినిమా చేయలేదు. ఆ నెక్స్ట్ ఇయర్ అనగా 2016 లోనే రాహుల్ శర్మని పెళ్లాడింది ఆసిన్. 2017 లో వాళ్లకు ఒక పాప పుట్టింది. 27 ఏళ్ల తర్వాత హిట్ కాంబినేషన్! ఇక పెళ్లి ఆ వెంటనే తల్లి అవ్వడంతో ఆసిన్ కంప్లీట్ ఫ్యామిలీ ఉమెన్ గా మారింది. అందుకే ఈ పదేళ్లలో కనీసం ఒక సినిమా వేడుకల్లో కూడా సరదాగా కూడా కనిపించలేదు ఆసిన్. ఐతే అసిన్ సినిమాలకు గ్యాప్ ఇచ్చింది కానీ ఫుల్ స్టాప్ పెట్టినట్టు కాదని కొందరు అంటున్నారు. ఆడియన్స్ లో ఒక క్రేజ్ ఉన్న ప్రతి హీరోయిన్ తమ ఫ్యాన్స్ ని అలరించడానికి ఎప్పుడూ సిద్ధంగానే ఉంటారు. కానీ దానికి ఒక సరైన సమయం కావాల్సి ఉంటుందని చెబుతున్నారు. ఆసిన్ కి కూడా ఏదైనా ఆఫర్ వస్తే ఈ పాత్ర తను చేస్తేనే బాగుంటుంది అని అనిపిస్తే చాలు తప్పకుండా మళ్లీ ఆన్ స్క్రీన్ మెరుస్తుంది. ఐతే రీ ఎంట్రీ తర్వాత మళ్లీ హీరోయిన్ గా చేయకపోయినా తనకు సూటయ్యే పాత్రలతో ఆసిన్ మెప్పిస్తుందని చెప్పొచ్చు. ఒకప్పటి హీరోయిన్స్ రీ ఎంట్రీ ట్రెండ్ నడుస్తున్న ఈ టైం లో ఆసిన్ కూడా మళ్లీ టాలీవుడ్ సినిమాలు చేస్తే మాత్రం అమ్మడి ఫ్యాన్స్ సూపర్ హ్యాపీ అవుతారని చెప్పొచ్చు.

# ప్రియాంకను అనుకున్నారు..
# రకుల్‌ను తీసుకున్నారు



భారతీయ చిత్ర పరిశ్రమ ఇప్పుడు ఆసక్తిగా ఎదురు చూస్తున్న చిత్రం 'రామాయణ'. రణబీర్ కపూర్ శ్రీరాముడిగా నటిస్తున్న ఈ చిత్రాన్ని దర్శకుడు నితిశ్ తివారి భక్తిశ్రద్ధలతో రూపొందిస్తున్నారు. వివాదాలకు తావు లేకుండా, విజువల్ వండర్‌గా 'రామాయణ' చిత్రాన్ని రూపొందించడానికి కృషి చేస్తున్నారు. ఈ భారీ ప్రాజెక్ట్ చాలా కాలం క్రితమే మొదలైనా గత ఏడాది నవంబర్ నెలలో అధికారికంగా వివరాలు వెల్లడించారు. సాయిపల్లవి సీతగా, రావణుడిగా కన్నడ హీరో యశ్, సన్నీ డియోల్ హనుమంతుడిగా, రవి దూబే లక్ష్మణునిగా, కాజల్ అగర్వాల్ మండోదరిగా, లారా దత్తా కైకేయిగా నటిస్తున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంతో జరుగుతోంది. ఇక ఈ సినిమాలో మరో కీలకమైన పాత్ర శూర్పణఖ. రామ, రావణ యుద్ధం జరగడానికి కారణమైన ఈ పాత్రను రకుల్ ప్రీత్‌సింగ్ పోషించనున్నారు. ఆమె కంటే ముందు ఆ పాత్ర కోసం ఎవరిని సంప్రదించారో తెలుసా? పలు భాషల్లో నటిస్తూ బిజీగా ఉన్న ప్రియాంక చోప్రాను. ఆమె శూర్పణఖ పాత్ర పోషిస్తే అంతర్జాతీయ స్థాయిలో రూపుదిద్దుకుంటున్న 'రామాయణ' చిత్రానికి అదనపు ఆకర్షణ అవుతుందని దర్శకనిర్మాతలు భావించారు. అయితే తనకున్న ఇతర కమిట్‌మెంట్స్ వల్ల ఆ పాత్ర చేయలేనని ప్రియాంక చెప్పడంతో అప్పుడు రకుల్‌ను ఈ అవకాశం వరించింది. ప్రియాంక చోప్రా ఇప్పుడు మహేశ్, దర్శకుడు రాజమౌళి కాంబినేషన్‌లో వస్తున్న సినిమాలో నటిస్తున్నారు. ఈ సినిమా కూడా రామాయణగాథ స్ఫూర్తితో రూపొందుతుండడం విశేషంగా పేర్కొనాలి.





# బాసిల్‌కు బన్నీ గ్రీన్‌సిగ్నల్

'పుష్ప అంటే ఇంటర్నేషనల్' అంటూ 'పుష్ప 2' సినిమాలో అల్లు అర్జున్ చెప్పిన డైలాగ్‌లానే ఇప్పుడు ఆయన



ఇమేజ్ కూడా ఇంటర్నేషనల్ లెవల్‌కు వెళ్లింది. దాంతో ఆయనతో సినిమాలు చేయబోయే దర్శకులు అంటూ రోజుకో పేరు తెరపైకి తెస్తున్నాయి సోషల్ మీడియా వర్గాలు. తాజాగా అల్లు అర్జున్‌ను డైరెక్ట్ చేయబోతున్న దర్శకుల జాబితాలో మలయాళ డైరెక్టర్ బాసిల్ జోసెఫ్ పేరు చేరింది. ఆయనతో ఓ సినిమా చేసేందుకు బన్నీ ఎస్ చెప్పారంటూ మీడియాలో విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. బాసిల్ చెప్పిన కథ అల్లు అర్జున్‌కు బాగా నచ్చిందని, త్వరలోనే వీరి కాంబినేషన్‌పై అధికారిక ప్రకటన వస్తుందనేది ఆ వార్తల సారాంశం. బాసిల్ జోసఫ్ నటుడిగా, దర్శకుడిగా మలయాళ పరిశ్రమలో వరుస విజయాలను సొంతం చేసుకుంటున్నారు. అయితే అవేవీ అల్లు అర్జున్ స్థాయికి తూగేవి మాత్రం కావు. కాబట్టి ఈ ప్రచారంలో నిజానిజాలేమిటో తెలియాలంటే కొంతకాలం ఆగాల్సిందే అంటున్నాయి ఇండస్ట్రీ వర్గాలు. అల్లు అర్జున్ ప్రస్తుతం అట్లీ దర్శకత్వంలో ఓ చిత్రం చేస్తున్నారు.

# టీమిండియా, ఇంగ్లండ్ మధ్య రెండో టీ20



భారత మహిళల జట్టు మరో బిగ్ ఫైట్ కు సిద్ధమైంది. ఇవాళ మహిళల ఇంగ్లాండ్ జట్టుతో టీమిండియా మహిళల టీం మధ్య రెండో టి20 జరగనుంది. బ్రిస్టల్ లో టీమిండియా వర్సెస్ ఇంగ్లాండ్ మధ్య రెండో టి20 మ్యాచ్ జరగనుంది. భారత కాలమానం ప్రకారం రాత్రి 11 గంటల సమయంలో ప్రారంభమవుతుంది. మొదటి టి20 మ్యాచ్ లో ఇంగ్లాండ్ పై టీమిండియా విజయం సాధించిన సంగతి తెలిసిందే. స్మృతి మందాన అద్భుత సెంచరీతో... మొదటి టి20 గ్రాండ్ విక్టరీ కొట్టింది. ఇక ఇవాళ కూడా ఇంగ్లాండ్ జట్టును చిత్తు చేసి.. సిరీస్ లో ఆదిక్యం సాధించాలని చూస్తోంది. అటు ఐదు మ్యాచ్ ల సిరీస్ లో రెండో టి20 నుంచి వరుసగా మ్యాచ్ లు గెలవాలని... ఇంగ్లాండ్ స్కెచ్ లు వేస్తోంది. మరి.. ఈ నేపథ్యంలో రెండో టి20 ఎవరు గెలుస్తారో చూడాలి. ఈ ఐదు టి 20 మ్యాచ్ లు పూర్తికాగానే... 3 వన్డేలు ప్రారంభం కానున్నాయి. ఇక అటు... పురుషుల ఇండియా జట్టు కూడా ఇంగ్లాండ్ లో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. 2025 : ఆసక్తికరంగా మొదలైన వింబుల్డన్.. తొలి రౌండ్‌లోనే ఇంటిదారిపట్టిన మెద్వెదెవ్ ఇంగ్లాండ్: డానీ వ్యాట్-హాడ్జ్, సోఫియా డంక్లీ, నాట్ స్కైవర్-బ్రంట్ టామీ బ్యూమాంట్, అమీ జోన్స్, ఆలిస్ కాప్సే, ఎమ్ ఆర్లాట్, సోఫీ ఎక్లెస్టోన్, లిన్సే స్మిత్, లారెన్ ఫైలర్, లారెన్ బెల్. ఇండియా: స్మృతి మంధాన, షఫాలీ వర్మ, హర్లీన్ డియోల్/హర్మన్‌ప్రీత్ కౌర్‌జెమిమా రోడ్రిగ్స్, అమంజోత్ కౌర్, రిచా ఘోష్ దీప్తి శర్మ, రాధా యాదవ్, స్నేహ్ రాణా, శ్రీ చరణి, అరుంధతి రెడ్డి.

# మెద్వెదెవ్ అవుట్





## రూన్ కూడా ఇంటిబాట
## ఐదు సెట్లు పోరాడి గెలిచిన అల్కారజ్
## సబలెంకా, రదుకాను, కీస్ బోణీ

లండన్: వింబుల్డన్ తొలిరోజే సంచలనాలు చోటు చేసుకున్నాయి. ఎనిమిదో సీడ్ హోల్గర్ రూన్, తొమ్మిదో సీడ్ డానిల్ మెద్వెదెవ్‌కు మొదటి రౌండ్‌లోనే చుక్కెదురైంది. ఇక..మూడో టైటిల్ వేటలో ఉన్న అల్కారజ్ ఆరంభ మ్యాచ్‌లో ఐదు సెట్లు పోరాడాల్సి వచ్చింది. మహిళల టాప్ సీడ్ సబలెంకా, లోకల్ ఫేవరెట్ ఎమ్మా రదుకాను శుభారంభం చేయగా, ఆరో సీడ్ మాడిసన్ కీస్ మూడు సెట్లు శ్రమించాల్సి వచ్చింది. సోమవారం జరిగిన తొలి రౌండ్‌లో చిలికీ చెందిన క్వాలిఫయర్ నికొలాస్ జారీ ఐదు సెట్ల పోరాటంలో 4-6, 4-6, 7-5, 6-3, 6-4తో రూన్‌ను చిత్తు చేశాడు. ఫ్రాన్స్‌కు చెందిన 64వ ర్యాంకర్ బెంజమిన్ బోంజి 7-6 (2), 3-6, 7-6 (3), 6-2తో 2021 యూఎస్ ఓపెన్ విజేత మెద్వెదెవ్ (రష్యా)పై సంచలన విజయం సాధించాడు. ఇటీవల జరిగిన ఫ్రెంచ్ ఓపెన్‌లోనూ మెద్వెదెవ్ ఆరంభ రౌండ్‌లోనే వెనుదిరిగాడు. ఇక.. 20వ సీడ్ పాపిరిన్ 4-6, 1-6, 6-4, 4-6తో ఆర్థర్ ఫెరీ చేతిలో ఓటమి పాలయ్యాడు. డబుల్ డిఫెండింగ్ చాంపియన్ అల్కారజ్‌కు ఇటలీ ఆటగాడు ఫాబియో ఫోనిని గట్టి ప్రతిఘటన ఇచ్చాడు. దాంతో అల్కారజ్ 7-5, 6-7 (7), 7-5, 2-6, 6-1తో గట్టెక్కాడు. 12వ సీడ్ టియఫో 6-3, 6-4, 6-2తో మోలెర్‌ని ఓడించి ముందంజ వేశాడు. మహిళల సింగిల్స్‌లో సబలెంకా 6-1, 7-5తో బ్రాన్‌స్టిన్‌పై సులువుగా నెగ్గగా, ఆస్ట్రేలియన్ ఓపెన్ విజేత కీస్ 6-7 (7), 7-5, 7-5తో గాబ్రియెలాపై పోరాడి గెలిచింది. బ్రిటన్ నెంబర్‌వన్ క్రీడాకారిణి రదుకాను 6-3, 6-3తో తన దేశానికే చెందిన మింగ్ గ్జూపై, 12వ సీడ్ ష్నీడెర్ 7-6 (5), 6-3తో మొయూకాపై, 14వ సీడ్ స్విటోలినా 6-3, 6-1తో అనా బోండర్‌పై విజయాలతో రెండో రౌండ్ చేరారు. 20వ సీడ్ ఒస్టాపెంకోకు 7-5, 2-6, 6-2తో అన్‌సీడెడ్ సోనె కర్తాల్ షాకిచ్చింది. రెండుసార్లు వింబుల్డన్ రన్నరప్ ఆన్స్ జెబ్యూర్, 24వ సీడ్ సిట్సిపాస్ గాయాలతో తొలి రౌండ్ నుంచి అర్ధంతరంగా వైదొలిగారు.

### స్టార్ కళ..

ఇంగ్లండ్ ఫుట్‌బాల్ మాజీ సూపర్ స్టార్ డేవిడ్ బెక్‌హామ్, టెన్నిస్ అందాల తార మరియా షరపోవా రాకతో వింబుల్డన్ తొలిరోజు పోటీలు స్టార్ కళను సంతరించుకున్నాయి. 2004లో 17 ఏళ్ల వయస్సులోనే వింబుల్డన్ విజేతగా నిలిచిన షరపోవా.. బెక్‌హామ్‌తో దిగిన సెల్ఫీని ఇన్‌స్టాలో పోస్ట్ చేసింది.

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com